జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 16 సంచిక 10 విశాఖపట్నం | శనివారం 02 సెప్టెంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఆదిత్య మిషన్ కు కౌంట్ డౌన్...




శ్రీహరికోట : మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో).. చంద్రయాన్-3తో చందమామపై ఉన్న రహస్యాలను ఛేదించే పనిలోపడిపోయిన ఇస్రో.. మరోవైపు సూర్యుడిపై సైతం ఫోకస్ పెట్టింది.. దీనికోసం PSLVC-57 రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది.. ఆదిత్య ఎల్ 1 పేరుతో నిర్వహిస్తున్న PSLVC-57 రాకెట్ ప్రయోగానికి ఈ రోజు కౌంట్‌డౌన్ ప్రారంభించింది. 24 గంటల కౌంట్‌డౌన్ ప్రక్రియ అనంతరం రేపు ఉదయం 11 గంటల 50 నిమిషాలకు రాకెట్‌ను ప్రయోగించనున్నారు శాస్త్రవేత్తలు ప్రయోగానికి సంబంధించిన ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ కేంద్రం నుంచి షార్‌కు తీసుకొచ్చి క్లీన్ రూమ్‌లో ఉంచి పలు కీలక పరీక్షలు నిర్వహించారు. సుమా రు 1475కిలోల బరువు కలిగిన ఆదిత్య- ఎల్1 ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ- సీ 57 రాకెట్ ద్వారా ప్రయోగించనున్నారు. ఇందులోని పేలోడ్‌ల బరువు 244 కిలోలు కాగా.. మిగిలిన 1,231 కిలోలు ఉపగ్రహాన్ని సూర్యుడివైపు తీసుకెళ్లడానికి అవసరమైన ద్రవ ఇంధనంతో నింపి ఉంటు-ంది. తొలుత ఉపగ్రహాన్ని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టిన తర్వాత భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లాగ్రేంజియన్ పాయింట్-1(ఎల్-1)లోకి పంపడానికి 109 నుంచి 177 రోజులు పడుతోంది.అక్కడి నుంచి గ్రహణాలు తదితర అవరోధాలేవీ లేకుండా సూర్యుడిపై జరిగే మార్పులను నిరంతరం పరిశోధించేందుకు వీలవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ఉపగ్రహంలో ఆరు పేలోడ్‌లు అమర్చి పంపుతున్నారు. సూర్యగోళానికి వేల కిలోమీటర్ల దూరం వరకు సూర్యుడి కరోనా విస్తరించి ఉంటుంది. ఈ కరోనాలో ఉష్ణోగ్రత దాదాపు 10 లక్షల డిగ్రీల కెల్విన్ డిగ్రీలు ఉంటు-ందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే సూర్యుడి అంతర్భాగ ఉష్ణోగ్రత 6 వేల కెల్విన్ డిగ్రీల వరకు ఉంటు-ందంటు-న్నారు. కరోనాలో వేడి విపరీతంగా పెరిగిపోతుండడానికి కారణం శాస్త్రవేత్తలకు అంతుబట్టడం లేదు. ఇక నేడు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 24గంటలు ముగిసిన అనంతరం శనివారం ఉదయం 11. 50 గంటలకుఆదిత్య-ఎల్1 రోదసిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగం ద్వారా సౌరగోళంలో గాలులు, జ్వాలలపై పరిశోధ నలు నిర్వహించనుంది. ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని రోదసి లోకి పంపి సౌర కరోనాతో పాటు- సూర్యుడి నుంచి ప్రసరించే అతి శక్తిమంతమైన కాంతి కిరణాల ప్రభావం, సౌర మండలంలోని గాలులపైనా అధ్యయనం చేయనున్నారు. సౌర తుఫాన్ల సమయంలో వెలువడే రేణువులతో భూమిపై సమాచార వ్యవస్థకు అవరోధాలు ఏర్పడుతున్నాయని శాస్త్రవేత్తలు గతంలోనే అంచనాకు వచ్చారు. ఈ నేపథ్యంలో రేణువులతో పాటు- కాంతి మండలం (ఫొటోస్ఫియర్), వర్ణ మండలం (క్రోమోస్ఫియర్)లపై ఆదిత్య ఎల్-1తో అధ్యయనం చేసి సమాచారాన్ని సేకరించనున్నారు. ఇదిఇలా ఉంటే ..ఆదిత్య ఎల్ 1 నమూనాతో ఇస్రో ఛైర్మన్, ఇతర శాస్త్రవేత్తలు చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## త్వరలో మరో స్వదేశీ యుద్ధనౌక..

### ఇండియన్ నేవీ భారీ ప్రకటన

ముంబై: భారతీయ నేవీ మరో భారీ యుద్ధ నౌకను స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేయనున్నది. చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్ దీనిపై ఇవాళ ప్రకటన చేశారు. స్వదేశీ యుద్ధనౌక తయారీ ఆర్డర్ కోసం భారతీయ నౌకాదళం ఉత్సుకతో ఉన్నట్లు ఆయన తెలిపారు. అడ్వాన్స్‌డ్ స్టీల్త్ ఫ్రిగేట్ మహేంద్రగిరి జలప్రవేశం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. ఇటీవల ఐఎన్ఎస్ విక్రాంత్‌ను స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన విషయం తెలిసిందే. కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో దాన్ని తయారు చేశారు. అయితే అదే తరహాలో మరో భారీ యుద్ధ నౌక నిర్మాణం కోసం ప్రిపరేషన్ జరుగుతన్నట్లు అడ్మిరల్ హరికుమార్ వెల్లడించారు. ఐఎన్ఎస్ విక్రాంత్ తరహాలోనే ఆ యుద్ధ నౌక ఉంటుందన్నారు.

# ఢిల్లీ వేదికగా విపక్ష ఇండియా కూటమి తదుపరి భేటీ




న్యూఢిల్లీ : విపక్ష పార్టీల ఇండియా కూటమి తదుపరి కీలక భేటీకి దేశ రాజధాని ఢిల్లీ వేదిక కానుంది. ముంబైలో రెండు రోజుల పాటు జరిగిన ఇండియా విపక్ష కూటమి సమావేశాలు ముగిసిన అనంతరం ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే తదుపరి భేటీ ఢిల్లీలో జరుగుతుందని శుక్రవారం ప్రకటించారు. ఈ సమావేశాలు ఎప్పుడు జరుగుతాయనే తేదీల వివరాలను ఆమె వెల్లడించలేదు.ముంబైలో జరిగిన విపక్ష నేతల మూడో భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీయే ప్రభుత్వాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కలిసికట్టుగా బరిలో దిగాలని విపక్ష పార్టీలు నిర్ణయించాయి. సమన్వయ కమిటీతో పాటు మరో నాలుగు కీలక కమిటీలను ప్రకటించాయి. సీట్ల సర్దుబాటు ప్రక్రియను వేగవంతం చేయాలని తీర్మానించాయి. మరోవైపు విపక్ష పార్టీలు ఏకమైతే బీజేపీ గెలుపు అసాధ్యమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.దేశ జనాభాలో 60 శాతం జనాభాకు విపక్ష కూటమి పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తాయని పేర్కొన్నారు. ఈ దశలో ఇండియా కూటమి దేశ జనాభాలో 60 శాతం జనాభాకు ప్రాతినిధ్యవ వహిస్తోందని, రాష్ట్రాల్లో ఆయా పార్టీలు ఏకమైతే బీజేపీకి గెలుపు అసాధ్యమని, సమర్థవంతంగా విపక్షాల కలయిక జరగాలని రాహుల్ పేర్కొన్నారు. ముంబైలో ముగిసిన విపక్ష ఇండియా కూటమి భేటీలో ఈరోజు రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. 12 మంది సభ్యులతో కూడిన సమన్వయ కమిటీ ఏర్పాటుతో పాటు సీట్ల సర్దుబాటు చర్చలను వేగవంతం చేయాలని నిర్ణయించామని అన్నారు.ఇండియా కూటమి కాషాయ పార్టీని మట్టికరిపించేందుకు ఈ నిర్ణయాలు అవసరమని చెప్పారు. ఈ కూటమిలో నేతల మధ్య సంబంధాల బలోపేతమే అసలైన కార్యాచరణ అని రాహుల్ పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య గత రెండు భేటీల్లో అనుబంధం, అరమరికలు లేని స్నేహ బంధం మొగ్గతొడిగాయని చెప్పుకొచ్చారు.

# విపక్ష పార్టీలు ఏకమైతే బీజేపీ గెలుపు అసాధ్యం: రాహుల్ గాంధీ




ముంబై : విపక్ష పార్టీలు ఏకమైతే బీజేపీ గెలుపు అసాధ్యమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశ జనాభాలో 60 శాతం జనాభాకు విపక్ష కూటమి పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తాయని పేర్కొన్నారు. ఈ దశలో ఇండియా కూటమి దేశ జనాభాలో 60 శాతం జనాభాకు ప్రాతినిధ్యవ వహిస్తోందని, రాష్ట్రాల్లో ఆయా పార్టీలు ఏకమైతే బీజేపీకి గెలుపు అసాధ్యమని, సమర్థవంతంగా విపక్షాల కలయిక జరగాలని రాహుల్ పేర్కొన్నారు. ముంబైలో ముగిసిన విపక్ష ఇండియా కూటమి భేటీలో ఈరోజు రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. 12 మంది సభ్యులతో కూడిన సమన్వయ కమిటీ ఏర్పాటుతో పాటు సీట్ల సర్దుబాటు చర్చలను వేగవంతం చేయాలని నిర్ణయించామని అన్నారు.ఇండియా కూటమి కాషాయ పార్టీని మట్టికరిపించేందుకు ఈ నిర్ణయాలు అవసరమని చెప్పారు. ఈ కూటమిలో నేతల మధ్య సంబంధాల బలోపేతమే అసలైన కార్యాచరణ అని రాహుల్ పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య గత రెండు భేటీల్లో అనుబంధం, అరమరికలు లేని స్నేహ బంధం మొగ్గతొడిగాయని చెప్పుకొచ్చారు. ఇక నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలోని ఎన్‌డీయే నిరంకుశ సర్కార్ పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అంతకుముందు పేర్కొన్నారు. ముంబైలో ముగిసిన విపక్ష కూటమి ఇండియా భేటీకి సంబంధించిన ఫొటోలను ట్విట్టర్‌లో షేర్ చేసిన ఖర్గే ఇండియా సమైక్యంగా నిలిచింది..ఇండియా విజేతగా నిలుస్తుందని క్యాప్షన్ ఇచ్చారు.పురోగామి, సంక్షేమ, సమ్మిళిత ఇండియా కోసం తాము కలిసికట్టుగా నిలిచామని ఖర్గే రాసుకొచ్చారు. దేశంలో మార్పు అవసరమని 140 కోట్ల భారతీయులు నిర్ణయించుకున్నారని అన్నారు. ఇక ఈ నిరంకుశ సర్కార్ పతనానికి కౌంట్‌డౌన్ ఆరంభమైందని పేర్కొన్నారు. ఇక రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జట్టుగా కలిసికట్టుగా పనిచేయాలని పలు తీర్మానాలు చేసిన విపక్ష ఇండియా సమావేశంలో కీలక కమిటీలనూ ఏర్పాటు చేశారు.

# కౌలు రైతులకు పెట్టుబడి సాయం విడుదల చేసిన జగన్




అమరావతి: కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయాన్ని ఏపీ సీఎం వైఎస్ జగన్ శుక్రవారంనాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా వర్చువల్ గా లబ్దిదారులతో ఏపీ సీఎం జగన్ మాట్లాడుతూ, ఇప్పటివరకు కౌలు రైతులకు మొత్తం రూ. 1,122 కోట్లు పంపిణీ చేసినట్టుగా చెప్పారు. 1,46,324 మంది కౌలు రైతులకు రూ. 109.74 కోట్ల పెట్టుబడి సహాయం అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు తోడుగా ఏపీ ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.సీసీఆర్‌సీ కార్డులు పొంది కౌలు చేసుకుంటున్న రైతులకు తొలి విడత పెట్టుబడి సహాయం అందించినట్టుగా చెప్పారు.వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా 52 లక్షల 50వేల మంది రైతులకు మేలు కలుగుతుందని వివరించారు. ఏ సీజన్ లో పంట నష్టం జరిగితే అదే సీజన్ లో సహాయం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది జూలై మాసంలో కురిసిన వర్షాలకు పంట నష్టానికి సహాయం అందించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. పంట పెట్టుబడికి రైతులు అప్పులు చేయాల్సిన అవసరం రాకుండా ఈ పథకం దోహదపడుతుందని చెప్పారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు కల్తీలేని విత్తనాలను అందిస్తున్నామన్నారు.ఆర్‌బీకేల ద్వారా ఈక్రాప్ డేటా నమోదు చేస్తున్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు.పంటల భీమా ద్వారా రైతులకు అండగా ఉన్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు.

# అమరావతి రైతులకు సుప్రీంకోర్టులో ఊరట!



అమరావతి: ఆర్-5 జోన్ పై ఏపీ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆర్-5 జోన్ లో ఇళ్ల నిర్మాణం చేపట్టవద్దంటూ ఏపీ హైకోర్టు గతంలో మధ్యంతర ఉత్తర్వులను జారీచేసింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా ఈ పిటిషన్ పై జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఆర్-5 జోన్ వ్యవహారానికి, రాజధాని అంశానికి సంబంధం ఉందా? అని ప్రశ్నించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం తరఫున అభిషేక్ సంఘ్వీ వాదనలు వినిపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం కోసమే ప్రభుత్వం ఈ ప్రాజెక్టు చేపట్టిందని, పట్టాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవగా, దీనిపై హైకోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ జస్టిస్ జోసెఫ్ ఉత్తర్వుల తర్వాత హైకోర్టు విచారణ జరిపించింది. విచారించాల్సిన అంశాలు చాలా ఉండటంతో తదుపరి విచారణ చేపడతామని సంజీవ్ ఖన్నా వెల్లడించారు. ప్రతివాదులకు నోటీసులు జారీచేసిన ధర్మాసనం మూడువారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశాలు జారీచేసింది. ప్రతివాదులు కౌంటరు దాఖలు చేసిన తర్వాత మరో మూడు వారాల్లో రిజాయిండర్ పిటిషన్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. తర్వాత విచారణను నవంబర్ లో చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంపై అమరావతి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# చైర్మన్ పెంద్ర వీరన్న తోనే సంచార జాతుల అభ్యున్నతి సాధ్యం

**సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తి వెంకట దుర్గారావు**

**చీరాల నియోజకవర్గం నుండి భారీగా రాజమహేంద్రవరం తరలి వెళ్లిన జనం**

**బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తి వెంకట దుర్గారావుకు ప్రత్యేక అగ్ర స్థానం**



చీరాల, సెప్టెంబర్ 01, ప్రజాపాలన : సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తి వెంకట దుర్గారావు నాయకత్వంలో, సంచార జాతు ల కులాల సంక్షేమమే లక్ష్యంగా, చేపట్టిన చలో రాజమహేంద్రవరం కార్యక్రమా నికి, బాపట్ల జిల్లా నుండి, ప్రత్యేకించి చీరాల నియోజకవర్గ పరిధి నుండి, భారీ సంఖ్యలో సంచారజాతుల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాజమహేంద్రవరం తరలి వెళ్లారు. బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గంలోని, చీరాల, వేటపాలెం మండలాల్లో ఉన్న సంచార జాతుల కులాల నాయకులు, మహిళలు, జిల్లా సంచార జాతుల అధ్యక్షు లు కత్తుల వెంకట దుర్గారావు ఆధ్వర్యంలో, పుర వీధులలో ర్యాలీ నిర్వహించి, రాజమహేంద్రవరం, జాంపేట లోని,ఆనంద్ కన్వేషన్ హాల్‌లో జరిగిన భారత దేశ విముక్తి, సంచార జాతుల 71వ స్వతంత్ర దినోత్సవం,7వ వార్షికోత్సవ సభ, రాష్ట్ర సభలకు తరలి వెళ్లారు. ఈ సందర్భం గా, బాపట్ల జిల్లా సంచార జాతుల అధ్యక్షులు కత్తుల వెంకట దుర్గారావు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ఎం.బి.సి.కార్పొరేషన్ చైర్మన్, సంచార జాతుల వ్యవస్థాపక అధ్యక్షులు, పెంద్ర వీరన్న నేతృత్వంలో, సంచార జాతుల అభ్యున్నతి సాధ్యపడుతుందన్న ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల ప్రారంభోత్సవంలో, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న, ఇతర అగ్ర నేతలతో కలిసి, జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో, ఆయా సభలు, కార్యక్రమాలలో, సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తి వెంకట దుర్గారావుకు, ప్రత్యేకస్థానం దక్కటం పట్ల బాపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆయా సభలలో బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తి వెంకట దుర్గా రావు మాట్లాడుతూ, సంచార జాతుల సంక్షేమాని కి, అభివృద్ధికి, సమిష్టి తత్వాన్ని చాటేందుకు, రాష్ట్ర సంచార జాతుల సభకు భారీఎత్తున హాజరైన, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంచార జాతుల పెద్దలు,నాయకులు మహిళలు, చీరాల మండలం నేతలు కత్తుల లక్ష్మయ్య, కత్తులమునలయ్య, వనుపులేటి శ్రీనివానులు, పసుపులేటి వెంకట్రావు, పొగడ్త ఆంజనేయులు, ప్రసాదం రాంబాబు, పసుపులేటి లక్ష్మి, కత్తుల ఏడుకొండలు, వను పులేటి సత్యనారాయణ, జంగాలపల్లి వెంకయ్య, కత్తుల బసవయ్య, పసుపులేటి వీరస్వామి, చిన్నకత్తుల వెంకటేశ్వర్లు, కత్తుల కోటేశ్వరరావు, కత్తుల లక్ష్మీనారాయణ, కత్తుల శ్రీను, పసుపు లేటి రమణయ్య, కత్తుల శ్రీను(మొద్దు), పసుపు లేటి సుబ్బయ్య, కత్తుల శ్రీను (హైదరాబాద్), పొగడ్త ఇర్మియ, పసుపులేటి మణికంఠ, పసుపు లేటి ఏడుకొండలు, పసుపులేటి శివయ్య, కత్తుల సాంబయ్య, కత్తుల దుర్గయ్య, కత్తుల గోపి, తెల్ల మేకల నరేష్, పసుపులేటి వీరయ్య, పసుపు లేటి గోపి, తన్నీరు గోపి,పసుపులేటి సుబ్బారావు, సంకా భాషా, సంకా శ్రీను, అన్నపరెడ్డి శివ,పసుపులేటి డేవిడ్, వేటపాలెం మండలం నేతలు జక్కుల పెదనాగేశ్వరరావు, పసుపులేటి భాస్కరరావు, కత్తుల దుర్గయ్య, కత్తుల కోటయ్య, కత్తుల ఆంజనేయులు, జక్కుల సుబ్బారావు, బొజ్జ అంకమ్మరావు, పరశురాం, కత్తుల శ్రీను, జక్కుల శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీ కడప నుంచి పిచ్చయ్య



ప్రజాపాలన ప్రతినిధి 1 సెప్టెంబర్: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి ముండ్లపాటి పిచ్చయ్య ని కడప పార్లమెంటరీ నియోజకవర్గం పార్టీ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, IRS-vrs ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్జర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పిచ్చయ్య కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీకి రాజంపేట నుంచి బలరాం



ప్రజాపాలన ప్రతినిధి 1 సెప్టెంబర్: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి అవుదలపురం బలరాం (పీలేరు) ని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం పార్టీ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, IRS-vrs ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్జర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా బలరాం కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువగళంతో అధికార పార్టీకి కంటిమీద కునుకు లేదు

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, సెప్టెంబర్ 01, ప్రజాపాలన : యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు, ప్రభంజనంలా తరలి వస్తున్న జన సందోహం, అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. యువగళం 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా, ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో, మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో, ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద నుండి, సినిమాహాలు సెంటర్ వరకు, సంఘీభావ యాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ,రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలకు అనేక హామీలు గుప్పించి,అధికారంలోకి వచ్చిన వైసిపి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మొండిచేయి చూపిందన్నారు.యువ నేత నారా లోకేష్ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, అధికారపార్టీ అరాచకాలను ఎండగడుతూ, ప్రజల్లో చైతన్యం నింపుతూ, ఎండనకా, వాన నకా, పట్టువదలని విక్రమార్కుడిలా, పాదయాత్రను నిరాటంకంగా కొనసాగిస్తున్నారన్నారు. యువనేత లోకేష్‌కు, ప్రాంతాలతో సంబంధం లే కుండా, జనం బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.అభిమానుల తాకిడితో చేతులకు గాయాలైనా, భుజం నొప్పి బాధిస్తున్నా, అనివార్యమైన సందర్భాల్లో మినహా, ఇప్పటి వరకు విశ్రాంతి కోసమని, ఏ ఒక్కరోజూ యాత్రకు విరామం తీసుకోలేదన్నారు. అందరి అంచనాలను తలకిం దులు చేస్తూ, లక్షలాది ప్రజలు యువగళంలో భాగస్వాములై, తమ గొంతుకను విన్పిస్తున్నారని పేర్కొన్నారు.లోకేష్ అనుక్షణం జనంతో మమే కమవుతూ, తనను కలిసే వివిధవర్గాల ప్రజలు, చెప్పే సమస్యలను ఓపిగ్గా వింటూ, నేనున్నానన్న భరోసా ఇస్తూ, ముందుకు సాగుతున్నార న్నారు. 200రోజుల పాదయాత్రలో యువనేత లోకేష్‌కు, 3813 వినతి పత్రాలు అందజేశారన్నారు. లక్షలాది ప్రజలను నేరుగా కలుసుకొని, వారి సమస్యలను తెలుసుకుంటున్నారన్నారు.

– అధికారం కోసం అడ్డదార్లు

అధికారమే పరమావధిగా, రాజకీయ లబ్ధి కోసం అక్రమ మార్గంలో పయనిస్తున్నారని, వారికి భంగపాటు తప్పదని హెచ్చరించారు. అర్హులైన ఒక్క ఓటు తీసే అధికారం ఎవరికి లేదన్నారు. వలపర్లలో రాజకీయంగా ఎదుర్కోలేక, ఓట్లు తీసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలందరూ సంఘటితంగా తిప్పి కొట్టాలన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం, అర్హుల ఓట్లు తొలగించే హక్కు ఎవరికి లేదన్నారు. కావాలని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించి, అధికారం కోసం ప్రయత్నించే వారికి, గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా అడ్డ దారు లు తొక్కే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. సోదరభావంతో కలిసిమెలిసి ఉన్న, పర్చూరు ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే, ఊరుకునేది లేదన్నారు. ప్రశాంతతకు మారుపేరైన పర్చూరులో ప్రజల మధ్య అలజడి సృష్టించి, గొడవలు పెట్టాలని, అధికారం ఉపయోగిం చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే గుణపాఠం తప్పదన్నారు.

– అడుగడుగున నీరాజనం...

సంఘీభావ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.యాత్ర లో మహిళలు అడుగడుగునా నీరాజనం పలికారు. ఎమ్మెల్యే ఏలూరికి రాఖీ కట్టి ఆశీర్వదించారు. హారతులు ఇస్తూ, పూలు చల్లుతూ, తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆరు మండలాల అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్యచౌదరి, షేక్ షంషుద్దీన్, తిరుమలశెట్టి శ్రీహరి, పొద వీరయ్య, నాయుడు హనుమంత రావు, సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, కంభంపాటి హనుమంతరావు, బషీర్, గుంటి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, జనా ర్ధన్, శ్రీనివాస్, సురేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జేఏసీ ని బలోపేతం చేసేందుకు అంకిత భావంతో కృషి చేస్తా: రెడ్డి జెఎసి బాపట్లజిల్లా నూతన అధ్యక్షులు ఆట్ల సుబ్బారెడ్డి

**రెడ్డి జేఏసీ బాపట్ల జిల్లా అధ్యక్షునిగా చీరాల వాసి ఆట్ల సుబ్బారెడ్డి**



చీరాల, సెప్టెంబర్ 01, ప్రజాపాలన : బాపట్ల జిల్లా వ్యాప్తంగా, రెడ్డి జేఏసీ సంఘాన్ని బలోపేతం చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తా నని, రెడ్డి జెఎసి నూతన బాపట్ల జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ఆట్ల సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి జేఏసీ బాపట్ల జిల్లా అధ్యక్షుని గా చీరాలవాసి ఆట్ల సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు. ఇటీవల వైజాగ్‌లో జరిగిన రెడ్డి జేఏసీ రాష్ట్ర మహాసభల్లో, జిల్లా అధ్యక్షునిగా ఆట్ల సుబ్బారెడ్డి కి, రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు విప్పుల శివకుమార్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన బాపట్ల జిల్లా అధ్య క్షులు ఆట్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ప్రతిభావంతులైన పేదలకు విద్యా,ఉపాధి అంశాలలో, చేయూతనివ్వటానికి రెడ్డి జేఏసీ ప్రత్యేక శ్రద్ధ వహి స్తుందన్నారు. రెడ్డి సంఘాలన్నింటినీ ఏకం చేస్తూ సేవలందించే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు.జిల్లా అధ్యక్షునిగా ఎన్ని క చేసిన ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి జేఏసీ అధ్యక్షులు శివ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తూ,తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయ కుండా కృషి చేస్తానని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్‌సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి,జాతీయజేఏసీనాయకులు పొలిమేర వెంకటరెడ్డి,ఎన్.సత్యనారాయణ రెడ్డి,మారంబాలబ్రహ్మారెడ్డి, జి.కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థుల స్వచ్ఛంద రక్తదానం అభినందనీయం

**సెయింట్ ఆన్స్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**




చీరాల, సెప్టెంబర్ 01, ప్రజాపాలన : రక్తదానం ప్రాణదానంతో సమానమని, తమ కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేం దుకు, ముందుకురావడం ఎంతో గర్వంగా ఉందని, సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు లు సంయుక్తంగా హర్షం వ్యక్తం చేశారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నా లజీ ఎన్.ఎస్.ఎస్.విభాగం ఆధ్వర్యంలో, చీరాల ఏరియా ప్రభుత్వ వైద్యశాల సహకారంతో, నిర్వహించిన రక్తదాన శిబి రానికి విశేష స్పందన లభించింది. 100 మందికి పైగా విద్యార్థులు, స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు, ముందుకు రావడం ప్రశంసనీ యమని, రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన విద్యార్థులను, కళాశాల యాజమాన్య ప్రతినిధులు అభినందించారు.తొలుత రక్తదాన శిబి రాన్ని, ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు ప్రారంభించారు. అన్ని దానాలలో కెల్లా రక్త దానం మిన్న అని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను, కాపాడేందుకు రక్తదానం దోహదపడుతుందని, ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాలరావు విద్యార్థులను అభినందించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.డి.జ్యోతి స్వరూప్, ఎన్.ఎస్.ఎస్.కో–ఆర్డినేటర్ల సమిష్టి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో, చీరాల ఏరియా ప్రభుత్వ వైశాల్ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి డాక్టర్ రాజా సెల్వన్, వారి వైద్య సిబ్బందితో సహకారం అందించారు.

## ఎస్టీల అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యం



పర్చూరు, సెప్టెంబర్ 01, ప్రజాపాలన : ఎస్టీల ప్రయోజనాలు, సమస్యల పరిష్కారానికి, గిరిజనులంతా ఏకమై తెలుగు దేశంతో కలిసి రావాలని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపుకార్యా లయంలో, ఎస్టీ సెల్ ప్రతినిధులు,ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గిరిజన తెగల అభివృద్ధి, సంక్షేమానికి సంబం ధించి, ప్రధానమైన అంశాలు, డిమాండ్లను, 2024 తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచేలా, అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని, ఎమ్మెల్యే ఏలూరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, గత టిడిపి ప్రభుత్వ హయాం లో గిరిజనుల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా పనిచేసామన్నారు.ఏ ప్రభుత్వం హయాంలో చేయని అభివృద్ధి, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, చేసి చూపించామని గుర్తు చేశారు. గిరిజనులకు కార్పొరేషన్ తో లక్షలాది రూపాయల రుణాలు ఇచ్చామన్నారు.ఎస్టి కాలనీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, రోడ్లు, విద్యుత్ సైడ్ డ్రైన్ లు, ఇల్లు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. అనేక గిరిజన గ్రామాలను, కాలనీ లను దత్తత తీసుకుని, సబ్ ప్లాన్ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించి, అభివృద్ధి చేసామని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం గిరిజనులకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులను, దారి మళ్ళించడం వలన, గిరిజన గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. గిరిజన జనాభా దామాషా ప్రకారం, ఎమ్మెల్సీ స్థానాన్ని యానాదులకు ఇవ్వాలని, మైదాన ప్రాంతాలలో రిజర్వాయర్లు, డ్యాములు, చెరువుల లో చేపలు పట్టుకొని జీవించే మత్స్యకార సొసైటీ సభ్యులకు, మత్స్యకార భరోసా అవకాశం కల్పించాలన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో యానాదులకు పెద్ద పీట వేయాలని, యానాది భవన్ ఏర్పాటుకు కృషి చేయాలని టిటిడి పాలకమండ సభ్యులుగా యానాదులకు కూడా అవకాశం కల్పించాలని, చంద్రన్న భీ మా ని 10లక్షల వరకు పెంచి, పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు, పార్లమెంట్ ఎస్టీ సెల్ కార్యదర్శి అద్దురి వెంకటేశ్వర్లు , పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల మీడియా కోఆర్డి నేటర్ ఇండ్ల శ్రీనివాసరావు , కారంచేడు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు పొన్నరుసు వెంకటేశ్వర్లు, చిన్నగంజాం మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాచూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## 2024 ఎన్నికలే లక్ష్యంగా పని చేయండి.. వైసిపి ప్రలోభాలకు లొంగొద్దు: పులివర్తి సుధా రెడ్డి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 01, (ప్రజాపాలన న్యూస్): 2024 సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పులివర్తి నాని సతీమణి శ్రీమతి పులివర్తి సుధా రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వైసీపీ నాయకుల ప్రలోభాలకు ఎవ్వరు లొంగొద్దని సూచించారు. పాకాల మండలం, పేరసానిపల్లి, పదిపట్ల బైలు, ఈ.పాలగుట్ట పల్లి, రమణయ్య గారి పల్లి, వల్లివేడు పంచాయతీలలో శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పులివర్తి నాని సతీమణి శ్రీమతి పులివర్తి సుధా రెడ్డి క్లస్టర్, యూనిట్, బూత్ మరియు సెక్షన్ ఇన్చార్జ్‌తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీలో జరుగుతున్న పరిణామాలపై సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణ పై దిశ నిర్దేశించేశారు. మరీ ముఖ్యంగా పాకాల మండలంలో ప్రతి ఓటరు తమ పేరు ఓటర్ లిస్టులో ఉందా లేదా అని చెక్ చేసుకోవాలన్నారు. టిడిపి కుటుంబ సభ్యులందరికీ పులివర్తి నాని కుటుంబం అండగా ఉంటుందని వారికి భరోసానిచ్చారు.

## ఎడమ చేతి స్టీరింగ్ వీఐపీ కార్లు నడిపేందుకు.. 450 మంది సీఆర్పీఎఫ్ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో సెప్టెంబర్ 9, 10న జీ 20 సమ్మిట్ శిఖరాగ్ర సదస్సు జరుగనున్నది. ఈ నేపథ్యంలో భారత్‌కు వచ్చే పలు దేశాల అధ్యక్షుల భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేకించి లెఫ్ట్ హ్యాండ్ స్టీరింగ్ ఉన్న వీఐపీ బుల్లెట్ ప్రూఫ్ కార్లు నడిపేందుకు 450 మంది సీఆర్పీఎఫ్ డ్రైవర్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. వారంతా క్లోజ్డ్ ప్రొటెక్షన్ టీమ్‌లో భాగంగా ఉంటారు. సీఆర్పీఎఫ్ అధికారులు ఈ విషయాన్ని తెలిపారు.కాగా, జీ 20 సదస్సుకు హాజరయ్యే విదేశీ అతిథుల భద్రత కోసం120 వాహనాలను సీఆర్పీఎఫ్‌కు అందజేశారు. వీటిలో 45 బుల్లెట్ ప్రూఫ్ కార్లున్నాయి. వీటిని ప్రత్యేకంగా పలు దేశాల అధ్యక్షుల రక్షణకు వినియోగించనున్నట్లు సీఆర్పీఎఫ్ తెలిపింది. 120 వాహనాల్లో సుమారు 60 ఎడమ చేతి స్టీరింగ్ కార్లు ఉన్నట్లు పేర్కొంది. ఈ వాహనాలను పారామిలటరీ దళానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అందించినట్లు వెల్లడించింది.మరోవైపు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వంటి ఒకరిద్దరు తమ సొంత వాహనాలను తెచ్చుకుంటున్నారని, మిగతా దేశాధ్యక్షులకు బుల్లెట్ ప్రూఫ్ లగ్జరీ కార్లను భారత ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని సీఆర్పీఎఫ్ అధికారులు తెలిపారు. వీఐపీ, వీవీఐపీ వ్యక్తుల తరలింపు కోసం 400 మంది సిబ్బందిని మోహరించినట్లు చెప్పారు. అలాగే సీఆర్పీఎఫ్‌కు చెందిన డాగ్ స్క్వాడ్లతో కూడిన 48 విధ్వంస నిరోధక బృందాలు అతిథులు బస చేసే హోటళ్లు, వేదికలను తనిఖీ చేస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న సంస్కరణ సభ పోస్టర్స్ విడుదల



చిత్తూరు జిల్లా, పుంగనూరు నియోజకవర్గం, ప్రజాపాలన న్యూస్: శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో ఆవరణమునందు ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న సంస్కరణ సభ పోస్టర్స్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన పుంగనూరు నియోజకవర్గం పరిధిలో పుంగనూరు చౌడేపల్లి సోమల సదుం పుల్సార్లరొంపిచర్ల ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న సంస్కరణ సభ పుంగనూరు అంబేద్కర్ భవన్ నందు జరుగుతుందని ఈ కార్యక్రమం చిత్తూరు ఎంపీ ఎన్ రెడ్డప్ప ఆధ్వర్యంలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుంగనూరు నియోజవర్గ ఇన్చార్జ్ జింక చలపతి దళిత నాయకులు, ఎం మధు ఎస్ వి యూనివర్సిటీ ఈసీ నెంబర్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమల సుదర్శన్, భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు బాస్ పి టీం శివ ప్రసాద్, విశ్రాంతి ఎంఈఓ పోతు బోల్ రెడ్డప్ప ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎంపీటీసీ శ్రీరాములు, అంబేద్కర్ భవన్ అధ్యక్షులు బ్యాంకు రెడ్డప్ప, వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చారల గోవిందు, అంబేద్కర్ భవన్ కార్యవర్గ సభ్యులు గుండ్లురూ కృష్ణమూర్తి, చెక్కల గంగాధర్, దళిత నాయకులు పాల్గొన్నారు.

### జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ..

# గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీ ఆత్మీయ పలకరింపు

తిరుపతి, సెప్టెంబర్ 01 (ప్రజాపాలన న్యూస్): ప్రతి ఇంటా ఎనలేని అభిమానం.. సంక్షేమ పథకాలతో లబ్ధిదారుల గుండెల్లో నిండుకున్న సంతోషం.. పల్లె ప్రగతితో పెరుగుతున్న జనాదరణ.. పార్టీ శ్రేణుల సత్కారాలు.. సన్మానాలు.. అన్నింటికీ మించి గడప గడపలో మహిళలు ఎదురేగి కర్పూర హారతులతో ఘన స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో శుక్రవారం గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీ ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలపై ఆరా తీస్తూ ప్రతి గడపకు వెళుతున్న చెవిరెడ్డి లక్ష్మీకి అపూర్వ ఆదరణ లభించింది. వృద్దులు, చంటి బిడ్డలను ఆప్యాయంగా పలుకరించిన చెవిరెడ్డి లక్ష్మీ వారి ఆరోగ్య పరిస్థితులను అడగి





తెలుసుకున్నారు. గత ఎన్నకల్లో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించారని, ఆ నాటి నుంచి నేటి వరకు జనం కోసం పరితపిస్తూ పల్లె ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారు. జగనన్న ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తుంటే గ్రామాలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. నాలుగేళ్లుగా జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులు యదావిధిగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో తన బిడ్డను ఎమ్మెల్యేగా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

**మండు వేసవిలోనూ.. వెనక్కు తగ్గని అడుగులు..**

వేసవి కాలాన్ని తలపించేలా ఉదయం 9గంటల నుంచే ఎండ తీవ్రత క్రమంగా పెరిగుతున్నా మధ్యాహ్నం 1 గంటల వరకు ఎక్కడా వెనుకడుగు వేయకుండా గ్రామంలో ప్రతి ఇళ్లు తిరిగిన చెవిరెడ్డి లక్ష్మీకి ప్రతి గడపలో నిమ్మరసం, మజ్జిగ, శీతల పానీయాలను అందిస్తూ అక్కడి జనం తమ ప్రేమను చాటుకున్నారు. ఎండలో తన ఇంటి గుమ్మం ముందుకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మీని చూసిన మహిళలు, పెద్దలు ఇంత ఎండలో వచ్చావు కాసేపు కూర్చుని వెళ్లు అమ్మా అంటూ ఆప్యాయంగా లోనికి తీసుకువెళ్లారు. కరోనా సమయంలో చెవిరెడ్డి చేసిన మేలును జన్మ జన్మలకీ మరువలేమని పలువురు పెద్దలు ఆమె ముందు బహిర్గతం చేయడం, ఈ దపా మోహిత్ రెడ్డిని తమ బిడ్డగా ఆశీర్వదిస్తామని మాట ఇవ్వడంతో కృతజ్ఞతలు తెలిపారు.

**తెల్లవారే సరికి పింఛను పంపిణీ**

ప్రతినెలా ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానంగా తమ ఇంటికి వాలంటీరు పింఛను తీసుకురావడం ఒక జగనన్న ప్రభుత్వంలో మాత్రమే జరుగతోందని పలువురు వయో వృద్దులు తమ ఆనందాన్ని చెవిరెడ్డి లక్ష్మీతో పంచుకున్నారు. ఒకటవతేదీ కావడంతో పలుచోట్ల వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేస్తుండటాన్ని గమనించిన చెవిరెడ్డి లక్ష్మీ లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీపై ఏదేనీ సమస్యలు వున్నాయా అంటూ వాకబు చేశారు. పలువురు లబ్ధిదారులకు తమ చేతుల గుండా పింఛన్లు కూడా పంపిణీ చేశారు.

## రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలి: పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలి



శ్రీశైలం ప్రజాపాలన ప్రతినిధి : శ్రీశైలం ప్రాజెక్టు స్థానిక ఆటోనగర్ నందు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ. రాష్ట్రంలోరైతులు సకాలంలో వర్షాలు పడక. ఇబ్బందులు పడుతున్నారని. దీనికి తోడుప్రభుత్వంకరెంటు కోతలు విధించడం వలన ఇబ్బందులు పడుతున్నారని భారీగా కరెంటు చార్జీలు పెంచి రైతులను ప్రజలను ప్రభుత్వాలు ఇబ్బందులు పెడుతున్నారని రైతులకు 9 గంటల కరెంటును ఇవ్వాలి. డిమాండ్.. రైతులకు తొమ్మిది గంటలు నాణ్యమైన కరెంటును సప్లై చేసి రైతులను ఆదుకోవాలని. ప్రభుత్వాన్ని విద్యుత్తు సబ్ స్టేషన్ ఖరీఫ్ సీజన్లో సరైనటువంటి వర్షపాతం నమోదు కాక వేసినటువంటి పంటలు ఎండిపోయి రైతులు విలవిలలాడుతుంటే ఒకవైపు బోరు బావుల కింద సాగు చేసినటువంటి పంటలకు సమయానికి కరెంటు లేక కరెంటు కోతలతో బోరు బావుల క్రింద సైతం పంట లు ఎండిపోతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరిస్తుందని వెంటనే రైతులకు పగటిపూట తొమ్మిది గంటల కరెంటు సరఫరా చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతు రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు స్థానిక నాయకులు ఏ బెనహర్ వై శ్రీను పి మల్లికార్జున వెంకటేశ్వర్లు ఎస్ కే వలి. బాబుసమదువృద్ధిరాజ్. పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గ్యారంటీ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: చంద్రబాబు తోనే ఈ రాష్ట్ర భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడం జరుగుతుందని గండేపల్లి మండలం సుబ్బయ్యమ్మ పేట గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆదేశాలతో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాశక్తి చైతన్య రథయాత్ర కమిటీ డాక్టర్ పాలూరి బోసు బాబు, దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ హాజరై గ్రామంలో మహిళలతో ఇంటింటికీ తిరిగి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ 1500/- లు, తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలు అందరికి సంవత్సరానికి రూ 15000/- లు, దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితం, అదే విధంగా జిల్లా పరిధిలో బస్సు ప్రయాణం ఉచితం రైతులకు, కౌలు సంవత్సరానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం, నిరుద్యోగులకు 3000 రూపాయలు నెలకు నిరుద్యోగ భృతి, రాబోయే ఐదు సంవత్సరాల్లో యువతకు 20లక్షల ఉద్యోగాలు తదితర సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చిన మొదటి వంద రోజుల్లోనే ప్రవేశపెడుతుంది అని, కాబట్టి వచ్చే 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని గా జ్యోతుల నెహ్రూ ను ఎమ్మెల్యేగా చేసుకోవాలనిప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అడబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, గ్రామ మాజీ సర్పంచ్ బోండా శ్రీనుబాబు, కుంచే రామకృష్ణ, గ్రామ టిడిపి అధ్యక్షులు బొండా శ్రీను, అప్పన శ్రీనివాసరావు, లంక రాంబాబు, గొల్లవిల్లి రాజు, బోండా అర్జున్ రావు పోసిన ప్రసాద్, తిప్పన సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నక్కిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, గొల్లవిల్లి శ్రీదేవి, ఎల్లాటి అమ్మాజీ, గెద్దాడ సత్యవేణి, రాపాక లక్ష్మి, చెక్క మరియా, గొల్లవిల్లి వరలక్ష్మి, తెలుగుదేశం పార్టీ అభిమానులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రైతులకు 9 గంటల కరెంటును ఇవ్వాలి..: బీఎస్పీ పార్టీ డిమాండ్..



నందికొట్కూరు ప్రజాపాలన ప్రతినిధి :రైతులకు తొమ్మిది గంటలు నాణ్యమైన కరెంటును సప్లై చేసి రైతులను ఆదుకోవాలని బిఎస్పి పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇన్చార్జి ఎల్ స్వాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా పాములపాడు విద్యుత్తు సబ్ స్టేషన్ దగ్గర రైతులతో ధర్నా నిర్వహిస్తూ ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో సరైనటువంటి వర్షపాతం నమోదు కాక వేసినటువంటి పంటలు ఎండిపోయి రైతులు విలవిలలాడుతుంటే ఒకవైపు బోరు బావుల కింద సాగు చేసినటువంటి పంటలకు సమయానికి కరెంటు లేక కరెంటు కోతలతో బోరు బావుల క్రింద సైతం పంట లు ఎండిపోతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్టు వ్యవహరిస్తుందని వెంటనే రైతులకు పగటిపూట తొమ్మిది గంటల కరెంటు సరఫరా చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతు రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాములపాడు మండల రైతులు పాల్గొన్నారు

## ఓటర్ కార్డు వెరిఫికేషన్‌ని తనిఖీ చేసిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 01, (ప్రజాపాల న్యూస్): శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పాకాల మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీ మరియు దమలచెరువు పంచాయతీల నందు ఓటరు కార్డు వెరిఫికేషన్ ని తనిఖీ చేసిన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటరు కార్డులో డబుల్ ఎంట్రీలు మరియు డెత్ రికార్డులు వెరిఫై చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భాగ్యలక్ష్మి, ఎంపీడీవో ప్రభాకర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓబులేసు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగా 9 పెన్షన్లు మంజూరు



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్: ఏర్పేడు మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామంలో సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం కొత్త పెన్షన్ 9 పెన్షన్లను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జగనన్న ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలను అందేటట్ల ,జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అర్హులైన ప్రతి పెన్షన్ దారునికి సకాలంలో పెన్షన్ ఇవ్వడం జరిగింది. జగనన్నకు ఓటు వేయని వారందరికి కూడా పెన్షన్లను అందజేయడం జరిగింది. కావున ఏర్పేడు గ్రామ ప్రజలందరూ రాబోయే ఎన్నికలలో జగన్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ,రాబోయే ఎన్నికల్లో జగనన్నకు ఓటు వేసిగెలిపించాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 01, (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం, పెద్దరామపురం పంచాయతీ, యనమలవారి పల్లి హరిజనవాడ నందు నూతనంగా మంజూరైన పెన్షన్ విధానాన్ని అభినందిస్తూ ఆనందంతో పెన్షన్ దారులందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సెప్టెంబర్ ఒకటో తారీఖున నూతన పెన్షన్ ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అందులకు ఆనందోత్సాహాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అభినందిస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు చంద్రశేఖర్ శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

### "రిజిస్ట్రేషన్‌లు - విధి విధానాలు" అంశంపై ఆన్ లైన్ సదస్సు

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్. 1,ప్రతి శనివారం ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో జర్నలిజం డిప్లమా విద్యార్థులకు, వర్కింగ్ జర్నలిస్టులకు నిర్వహించే ఆన్ లైన్ సదస్సు లో భాగంగా ఈ శనివారం (02.09.23) తిరుపతి జిల్లా రిజిస్ట్రార్ శ్రీ జి. శ్రీరాంకుమార్ "రిజిస్ట్రేషన్ లు - విధి విధానాలు" అంశం పై ప్రత్యేక ప్రసంగం ఇవ్వనున్నారని సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 9 గంటలనుంచి 10 వరకు జి. శ్రీరాంకుమార్ ప్రసంగం వుంటుందని ఆ ప్రకటన లో ఆయన పేర్కొన్నారు. ఈ ప్రసంగం లోని అంశాలను జర్నలిజం విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు సద్వినియోగ పరుచుకోవాలని చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు తెలిపారు. సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ హోదాలో తాము ఆన్ లైన్ సదస్సు కు అధ్యక్షత వహిస్తామని శ్రీ కొమినేని శ్రీనివాస రావు తెలిపారు. కోర్సు డైరెక్టర్ శ్రీ ఎల్.వి.కె రెడ్డి వక్త ను పరిచయం చేస్తారని, కంటెంట్ ఎడిటర్ కె. శరత్ సమన్వయ కర్త గా వ్యవహరిస్తారని ఆయన ఆ ప్రకటన లో ఆయన తెలిపారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 02, సెప్టెంబరు 2023

## రాజకీయ వేదికగా రాష్ట్రపతి భవన్!

ఈ నెల 28న ఢిల్లీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు (ఎన్టీఆర్) గౌరవార్థం భారత ప్రభుత్వం ముద్రించిన వంద రూపాయల స్మారక నాణేన్ని రాష్ట్రపతి ఆవిష్కరించారు. వివాదాల మధ్య జరిగిన ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవన్ రాజకీయ క్రీడలకు వేదిక ఎలా అయిందో కళ్లకు కట్టింది. ఇలా జరగటం నిజంగా దురదృష్టకర పరిణామం. రాజ్యాంగ వ్యవస్థలు హేయమైన రాజకీయాలకు ఎలా బలవుతున్నాయో ఈ కార్యక్రమం మరోసారి రుజువు చేసింది. దీంతో రాజనీతి విలువలకు పూర్తిగా తిలోదకాలు ఇవ్వటమే రామ రాజ్యమా అన్న ప్రశ్న చాలా మందిలో కలుగుతున్నది. ఈ కార్యక్రమం ప్రజల మనోభావాలను గాయపరిచింది. ఈ కార్యక్రమం ఎందుకు వివాదాస్పదమైందో అర్థం చేసుకోవాలంటే, ముందు దీని నేపథ్యాన్ని తెలుసుకోవాలి.ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ అనేది తప్పనిసరిగా పాటించాల్సిన నియమావళి. అటువంటిది ఒక ప్రైవేట్ వ్యక్తి పేరు మీద ఆహ్వానాలు పంపడమేంటి? అది కూడా వారికి ఇష్టులైన వారికే పరిమితం కావడమేంటి? ఇది ఎన్టీఆర్ మీద ఆయన కూతురు రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం కాదు. ప్రభుత్వం ముద్రించిన నాణెం విడుదల కార్యకమం. పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరగాలి.మన దేశంలో ప్రజా జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషించిన ప్రముఖుల మరణానంతరం వారి సేవలకు చిహ్నంగా స్మారక తపాలా బిళ్లలు, నాణేలు విడుదల చెయ్యటం ఒక సాంప్రదాయంగా వస్తున్నది. వీటి విడుదలను సంబంధిత శాఖలు ఒక వేడుకలా నిర్వహిస్తాయి. ఇవి ఆయా శాఖల వారసత్వ సంపదగా నిలుస్తాయి. ఇటువంటి నాణేలను సేకరించే అభిరుచిని న్యూమిస్మాటిక్స్ అంటారు. తపాలా బిళ్లలను సేకరించే అభిరుచిని ఫిలాటెలీ అంటారు. తపాలా బిళ్లలను సాధారణ అమ్మకాలకు అందుబాటులో ఉంచుతారు. కానీ స్మారక నాణేలు మార్కెట్లో దొరకవు. అవి మార్కెట్లో చెల్లుబాటు అవ్వటం కూడా సందేహమే. సాధారణ సర్క్యులేషన్‌లో ఉంటేనే కదా.. వాటిని ప్రజలు అంగీకరించేది. ఇటువంటి నాణేలు ఇష్టంతో సేకరించేవారి వద్దే ఉంటాయి. వాటి ముఖ విలువ కన్నా చాలా అధిక ధరలో ఉంటుంది వీటి ఖరీదు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ముద్రించిన వంద రూపాయల నాణెం రూ.4,850,4,350, 4,050 ధరలకు లభిస్తుంది. ఈ నాణెన్ని ఆసక్తి ఉన్నవారు కొంటారు. ఈ నాణెంలో 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం జింక్, 5 శాతం నికెల్ ఉంటాయి. సరే ఇప్పుడు అసలు విషయానికి వద్దాం. స్మారక తపాలా బిళ్లలు, నాణేలు భారత ప్రభుత్వ సంపద. వీటిని విడుదల చేసే వేడుక మరణించిన మనిషి స్మృతికి చిహ్నంగా జరిపేవి. అందువల్ల ఈ స్మారక నాణేలు, తపాలా బిళ్లలను మామూలు వస్తువులుగా చూడకూడదు. వీటి విడుదల వేడుక ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా జరుగుతుంది. ఎవరు విడుదల చేస్తారనేది మృతి చెందిన మనిషి స్థాయిని బట్టి ఉంటుంది. కానీ కార్యక్రమం మాత్రం పూర్తిగా ప్రభుత్వ కార్యక్రమంగానే ఉంటుంది.అయితే ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదలలో అసలు సమస్య ఇక్కడే ఉత్పన్నమైంది. ఈ కార్యక్రమానికి ఆహ్వానాలను ఎన్టీఆర్ కూతురు పురంధేశ్వరి తరఫున పంపినట్టు తెలుస్తున్నది. ఇది ప్రోటోకాల్ ఉల్లంఘన. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సిన కార్యక్రమానికి ఒక ప్రైవేట్ వ్యక్తి పేరుతో ఆహ్వానాలు వెళ్లటమేమిటి అనేది మొదటి ప్రశ్న. ఎవరిని ఆహ్వానించాలి అనే దానిలో ప్రభుత్వం ప్రమేయం లేకపోవటం రెండవ ప్రశ్న. ఒక ప్రశ్నార్థకమైన కార్యక్రమంలోకి ఏకంగా రాష్ట్రపతిని లాగటం మరో పెద్ద ప్రశ్న.రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ లాంటి కార్యక్రమాలు జరగటం ఆనవాయితీ. అటువంటి కార్యక్రమాలు పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమాలే. వాటి నిర్వహణ బాధ్యత పుస్తకాన్ని ప్రచురించినవారు, రచించినవారు చూసుకుంటారు. అంటే అక్కడ వాడే పూలదండలు, శాలువాలు ఇతర బహుమతులకు, అల్పాహార విందుకు అయ్యే ఖర్చులు సంబంధిత వ్యక్తులే భరిస్తారు. రాష్ట్రపతి భవన్ కేవలం వేదిక మాత్రమే. భద్రతా కారణాల వల్ల ఆహ్వానాలు కూడా పరిమితంగానే ఉంటాయి. రాష్ట్రపతి గౌరవ అతిథి మాత్రమే. అయితే పుస్తకంలోని అంశాలను పరిశీలించిన తర్వాతే దాన్ని రాష్ట్రపతి విడుదల చెయ్యాలా లేదా అనేది రాష్ట్రపతి కార్యాలయం నిర్ణయిస్తుంది. నాణేల విషయంలో అటువంటి సందేహాలు ఉండవు. కానీ విడుదల వేడుక మాత్రం కేంద్ర ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రి తప్పక హాజరు కావాలి. అది ప్రోటోకాల్. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ అనేది తప్పనిసరిగా పాటించాల్సిన నియమావళి. అటువంటిది ఒక ప్రైవేట్ వ్యక్తి పేరు మీద ఆహ్వానాలు పంపడమేంటి? అది కూడా వారికి ఇష్టులైన వారికే పరిమితం కావడమేంటి? ఇది ఎన్టీఆర్ మీద ఆయన కూతురు రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం కాదు. ప్రభుత్వం ముద్రించిన నాణెం విడుదల కార్యక్రమం. పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరగాలి. అటువంటిది దీని నిర్వహణ బాధ్యత ఒక ప్రైవేట్ వ్యక్తికి ఎవరు అప్పజెప్పారు? ఎందుకు అప్పజెప్పారు? అనేవి ముఖ్యమైన ప్రశ్నలు. దానికి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. ఎన్టీఆర్ తెలుగువారికి గర్వకారణమైన మహోన్నత వ్యక్తి. మరి అటువంటి వ్యక్తి గౌరవార్థం దేశ రాజధానిలో జరిగే కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల పార్లమెంటు సభ్యులను ఆహ్వానించాలి కదా.. అలా జరగలేదు. తెలుగు దేశం పార్టీ ఎంపీలు, ఆ పార్టీ నాయకులకు అనుకూలంగా ఉన్న ఎంపీలు, మరికొందరికి మాత్రమే ఆహ్వానాలు అందాయి.ఇది పూర్తిగా అసంబద్ధం. ఇది ఏమాత్రం అంగీకారం కాదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాను ఈ కార్యక్రమానికి ఆహ్వానించినప్పుడు ఇతర పార్టీల అధ్యక్షులను కూడా ఆహ్వానించాలి కదా? ఏ స్థాయిలో నడ్డా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు? అయన పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించటం లేదు. తన స్వరాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన రాజ్యసభ సభ్యులుగా వచ్చారా లేక బీజేపీ అధ్యక్షులుగా వచ్చారా? రాజ్యసభ సభ్యులుగా వస్తే మరి మిగిలిన సభ్యులను ఆహ్వానించారా? బీజేపీ అధ్యక్షులుగా వస్తే మరి మిగిలిన పార్టీల అధ్యక్షులను పిలిచారా? ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కదా.. అందువల్ల రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానించాలి కదా! 'ఇది మా నాన్న గౌరవార్థం జరుగుతున్న కార్యక్రమం కాబట్టి అంతా నా ఇష్టం' అన్న రీతిలో జరిగింది. ఇటువంటి చోద్యానికి రాష్ట్రపతి భవన్ వేదిక అవ్వటం, ఈ వివాదంలోకి రాష్ట్రపతిని లాగటం విచారకరం. కానీ దీనికి ఎవరు బాధ్యులు? ఎవరు సమాధానం చెప్పాలి ఈ గందరగోళానికి?రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమాలు అన్నీ ప్రధాన మంత్రి కార్యాలయం కనుసన్నలలోనే జరుగుతాయనేది జగమెరిగిన సత్యం. ఎన్టీఆర్ కుటుంబంలో అనేక వివాదాలు ఉన్నాయన్న విషయం అందరికీ తెలుసు. ఎవరికి ఇష్టమున్నా లేకున్నా ఎన్టీఆర్ గౌరవార్థం జరిగే కార్యక్రమంలో ఆయన భార్యకు ఆహ్వానం లేకపోవటం విస్మయం కలిగించే విషయం. రాజకీయ పలుకుబడితో ప్రోటోకాల్‌ను, రాజ్యాంగ విలువలను గాలికి వదిలేసి జరిపిన కార్యక్రమంగా ఉంది ఈ వేడుక. కేంద్రంలో ప్రభుత్వాన్ని నడిపే నాయకులకు రాజకీయంగా ఏది ప్రయోజనం కలిగిస్తే అదే చేస్తారు. అందులో మంచి, చెడు అన్న విచక్షణ గురించి ఆలోచించరు అనేది అర్థమవుతున్నది.

# అప్పుల నెపం 'నవరత్నాల'పై ఎందుకు?

నవరత్నాలు! జగన్మోహన్ రెడ్డి నోట్లో ఎప్పుడూ నానుతుండే పదం. అప్పులు విచ్చలవిడిగా చేస్తున్నారెందుకు అంటే, 'నవరత్నాల' కోసమే అంటారు. ఎఫ్ఆర్బీఎం పరిధి దాటేసారు కదా అంటే, నవరత్నాల కోసమే అంటారు. కార్పొరేషన్ల మీద, మద్యం మీద అప్పులు, బాండ్లు ఏంటయ్యా ఇవన్నీ అంటే నవరత్నాల కోసమే అంటారు. ఇలా దేని గురించి ప్రశ్నించినా అంతా 'నవరత్నాల' కోసమే అంటున్నారు. అసలు ఈ నవరత్నాలు అన్నీ కొత్త పథకాలేనా? రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, ఆరోగ్యశ్రీ, పెన్షన్ కానుక, జల కళ, మద్యనిషేధం, పేదలకు ఇళ్ళు, ఆసరా %ь% చేయూత, అమ్మ ఒడి... వీటిలో ఒకటి తప్ప మిగతా అన్నీ పాతవే. దాదాపు గత పదిహేడేళ్ళకుపైగా ఉమ్మడి రాష్ట్రం నుంచి అమలులో ఉన్న పథకాలే. కానీ, బ్రాండింగ్ ప్రక్రియలో పాత పథకాలతో కదంబం చేసి అన్నీ కొత్త పథకాలే అన్నట్టు కలరింగ్ ఇస్తూ ఆ పేరుతో అప్పులు చేస్తున్నారు.నవరత్నాల పథకాల కోసమంటూ ఖర్చు పెట్టే నిధులు నిజానికి ఎప్పుడో రెగ్యులర్ బడ్జెట్లలో కలిసిపోయాయి. 2014కు ముందు చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్, రాష్ట్రం విడిపోయిన తర్వాత అటు తెలంగాణలో కేసీఆర్, ఇటు ఆంధ్రలో చంద్రబాబు కొనసాగించిన పథకాలే ఇవన్నీ. మరిప్పుడు కొత్తగా ఇవి నవరత్నాలు ఎలా అయ్యాయి? పేరు మార్చడం, మన పేరు తగిలించడం, కొత్త పథకం అనడం... ఇదే బ్రాండింగ్ ఎక్సర్సైజ్ తంతు నడుస్తున్నది. నవరత్నాలు అప్పుల కోసమే అనటానికి మొదటి ఋజువు: 'రైతు భరోసా'. జూన్ దాకా రూ.31 వేల కోట్లు ఇచ్చామని చెప్పారు. కేంద్రం ఇచ్చే రూ.6వేలను చెప్పకుండా, తన ఖాతాలో వేసేసుకొని రాష్ట్రమే మొత్తం ఇస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. నిజానికి ఇచ్చింది రూ.17-18 వేల కోట్లు మాత్ర మే. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇవ్వని రైతు భరోసా జగన్ ఇచ్చాడు కాబట్టి అది 'నవరత్నం' అనుకోవాలా? శుద్ధ తప్పు. డబ్బులు అప్పుడూ ఇచ్చారు. ఇప్పుడూ ఇస్తున్నారు. పేర్లు, విధం మారిందంతే. తెలుగుదేశం ప్రభుత్వం 2014-19 మధ్యలో రుణమాఫీ కోసం రూ.15,700 కోట్లు, చివరి ఏడాదిలో 'అన్నదాతా సుఖీభవ' పేరుతో, రూ.5000 కోట్లతో, మొత్తం రూ.21,000 కోట్లను రైతులకు ఇచ్చింది. ఈ కాలానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎంత ఇచ్చిందో, 2019-23 కాలానికి వైసీపీ అంతకంటే తక్కువే ఇచ్చింది! కొత్తగా రైతులకు ఇచ్చిన డబ్బులేమీ లేవు. పేరు మార్పు తప్ప.రెండవది, జగన్న విద్యా దీవెన. 2004లో ఎస్సీ, ఎస్టీలకు ఉన్న 'ఫీజు రీయింబర్సుమెంట్'ని వైఎస్సార్ బీపీఎల్ అందరికీ వర్తింపజేస్తే వచ్చిన పథకం ఇది. తర్వాత రోశయ్య, కిరణ్,




తెలంగాణాలో కేసీఆర్, ఆంధ్రలో చంద్రబాబు అందరూ అమలు చేసిన పథకం. అదెలా కొత్త పథకం అయిపోయింది? 2014-19 మధ్యన ఫీజు రీయింబర్సుమెంట్ 13 లక్షల మందికి ఇచ్చారు. రూ.10,136కోట్లు ఖర్చు పెట్టారు, అంటే అప్పటి బడ్జెట్‌లో 1.43 శాతం. 2019-23 మధ్యన 9.86 లక్షల మందికి ఇచ్చారు. రూ.9,947 కోట్ల ఖర్చు, అంటే బడ్జెట్లో 0.82శాతం. ఖర్చులో, బడ్జెట్ శాతాల్లో చూసినా తెలుగుదేశం ఫీజు రీయింబర్సు పథకం కంటే విద్యా దీవెనకు తక్కువే ఖర్చు పెట్టారు. పదిహేడేళ్ళ క్రితం మొదలైన పథకానికి పేరు మారిస్తే కొత్త 'నవరత్నం' అయిపోతుందా. దీని కోసం అప్పులు చేసాం అని చెప్పడం అన్యాయం కదా? మూడవది ఆరోగ్యశ్రీ. ఇదీ చాలా పాత స్కీమే. నిజానికి వైఎస్సార్ పెట్టిందే. ఆ తర్వాత, రోశయ్య, కిరణ్, చంద్రబాబు అంద రూ ఈ పథకాన్ని పెంపొందించారు, కొనసాగించారు. దీన్ని కూడా నవరత్నాలు అంటూ చూపిస్తూ, కొత్తగా ఖర్చు పెట్టినట్టు హడావిడి చేస్తున్నారు. నాలుగవది పెన్షన్ కానుక. తెలుగుదేశం ప్రభుత్వం 2019 మార్చి నాటికి పేదలకు 54 లక్షల పెన్షన్లు ఇచ్చింది. రూ. 200 నుంచి 5రెట్లు పెంచి రూ.1000 చేసి, తర్వాత వంద శాతం పెంపుతో నెలకు రూ.2000 చేసింది. వైసీపీ ప్రభుత్వం 63 లక్షల పెన్షన్లు, 2,750 లెక్కన (రూ. 2000 నుంచి మూడేళ్ళలో రూ. 250 లెక్కన పెంచి) ఇస్తోంది. కొత్తగా వచ్చింది ఏముంది దీనిలో. పాత ప్రభుత్వం ఖర్చులో ఇప్పటికే ఇది భాగం అయిపోయింది. పాపం పేదోళ్ళ మీదకి మీ అప్పుల నెపం నెట్టేయకండి. అయిదవది జలకళ. అంటే, ఏమో అనుకొనేరు, సాగునీటి ప్రాజెక్టుల న్నమాట. పూర్తిచేయడం సంగతి దేవుడెరుగు, ఈ 4 సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క సాగునీటి ప్రాజెక్టు కనీసం మొదలు పెట్టారా? తెలుగుదేశం ప్రభుత్వంలో పట్టిసీమ, ముచ్చుమర్రి, పోలవరం లాంటి ఎన్నో ప్రాజెక్టుల లిస్టు చెప్పచ్చు. సాగునీటి ప్రాజెక్టుల కోసం అప్పులు చేశామనడం కంటే పెద్ద మోసం ఇంకోటి ఉండదు. ఆరవది మద్యనిషేధం. నిషేధం మాట అటకెక్కింది. పైగా ఏపీబీసీఎల్ ద్వారా మద్యం అమ్మకాలపై 18వేల కోట్లు, మద్యం పై వ్యాట్‌తో ఇంకొక ఆరేడువేల కోట్లు, వెరసి 25వేల కోట్లు సంపాదిస్తున్నారు. లిక్కర్ ఆదాయం కుదవపెట్టి రూ.16,000 కోట్లు సంపాదించారు. నాలుగేళ్ళలో లక్ష కోట్లు సంపాదించిన ఈ 'రత్నం' కోసం అప్పు అవసరమే లేదు.ఏడవది పేదలకు ఇళ్ళ నిర్మాణం. కేంద్ర ప్రభుత్వమే చెప్పింది పూర్తయిన ఇళ్ళు వెయ్యి కూడా దాటలేదని. సెంటు భూమిలో ఇల్లు అనే పథకంలో కనీసం ఆరేడు వేలు కోట్లు నికరంగా సంపాదించారు. ఓటీయస్ పేరుతో పేదవాళ్ల దగ్గర తిరుగు వసూళ్లు చేసారు. మరి అసలు ఇప్పటి దాకా పూర్తి కాని ఈ ఇళ్ళ పేరుతో వేల కోట్లు అప్పులు చేసారా? ఎనిమిదో రత్నం ఆసరా. డ్వాక్రా పదం లేకుండా 'ఆసరా చేయూత' అన్నారు. రూ. 27 వేల కోట్లకు గానూ ఇచ్చింది 15 వేల కోట్లు మాత్రమే. ఇప్పటికి రూ.12వేల కోట్ల బకాయి వుంది. ఎన్నికల ముందు 45 సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళకు 15 వేలు ఇస్తామన్నారు, ఇచ్చారా? తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి డ్వాక్రా మహిళకు మూడు వాయిదాలలో 20 వేలు ఇచ్చింది, పసుపు కుంకుమతో కలిపి 94 లక్షల మంది మహిళలకు. ఆ లెక్కన ఇదీ కొత్త ఖర్చేమీ కాదు కదా. ఇక చివరిది, 'అమ్మ ఒడి' పథకం ఒక్కటే కొత్తది. ఇంట్లో ఎంతమంది వుంటే అంతమంది పిల్లలకు అని హామీ ఇచ్చారు కానీ ఇచ్చింది ఇంట్లో ఒక్కరికే. అది కూడా నాలుగు సంవత్సరాల్లో ఒక సంవత్సరం ఎగ్గొట్టారు. పైగా నాన్న మందు బుడ్డీకి అవుతున్న ఖర్చు గురించి ఏ అమ్మైనా బాధపడకుండా ఉండగలదా? కుడిచేత్తో అమ్మవొడి పథకం ఇచ్చి, ఎడం చేత్తో ధరపెంచిన మద్యం బాటిల్ అందించి ఇప్పటికే లక్ష కోట్లు వసూలు చేసేసారు.పైగా ఈ నవరత్నాలపేరిట తెలుగుదేశం ప్రభుత్వంలో పెట్టిన అనేక పథకాలు తీసేశారు. పెళ్లి కానుక, నిరుద్యోగ భృతి, అన్నకాంటిన్లు, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ కానుకలు, రైతు రుణమాఫీ, పథకాల్లో బీసీ (30), యస్సీ(27) ఎస్టీ(29), మైనారిటీ (11), రైతు సంక్షేమ (11), మహిళా సంక్షేమం (10) తీసేశారు. ఆ ఖర్చు అంతా మిగిలి నట్టేగా. ఇవే కాదు, మరిన్ని వివరాలతో ఈ చేసిన అప్పులు నవరత్నాల కోసం కాదన్నది సాధికారికంగా నిరూపించవచ్చు. మరి చేసిన ఈ లక్షల కోట్ల అప్పులు ఏమి చేసారు? పేర్లు మార్చి బ్రాండింగ్ చేసి, నవరత్నాల పేరుతో అప్పులు చేస్తూ, మభ్యపెడుతున్న ఈ నాటకాలని ప్రజలు గమనించాలి. చేస్తున్న అప్పులు ఎక్కడికి వెళ్తున్నాయి? ఇది నిలదీసి అడగాల్సిన సందర్భం!

# కాలుష్యం కాటు...

రాజధాని నగరం ఢిల్లీతో పాటు, దేశ వ్యాప్తంగా పెరుగుతున్న వాయు కాలుష్యంపై తాజాగా విడుదలైన నివేదిక కలవరపాటుకు గురిచేస్తోంది. చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ రూపొందించిన ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ నిలిచింది. కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవితకాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ చేసిన హెచ్చరిక దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలను మించిన కాలుష్యంలో దేశంలోని మొత్తం జనాభా మగ్గుతోంది. ప్రతి క్యూబిక్ మీటర్‌కు 40 మైక్రోగాముల కాలుష్యానికి అనుమతి ఇస్తూ మన దేశం రూపొందించుకున్న సొంత నాణ్యతా ప్రమాణాలు సైతం ఆచరణలో వెలవెలబోతున్నాయి. జాతీయ పరిమితి కన్నా అధికంగా కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో దేశంలోని 67.4 శాతం జనాభా జీవనం సాగిస్తోంది. మన మహానగరాలన్నీ వాయు కాలుష్యంతో అతలాకుతల మౌతున్నాయి. తామెంత ప్రమాదకర పరిస్థితుల్లో మనుగడ సాగిస్తున్నామో ఆ ప్రాంతాలలో నివసించే ప్రజానీకంలో అత్యధిక మందికి కనీస అవగాహన కూడా లేకపోవడం దురదృష్టకరం.

ప్రజానీకానికి పెను ప్రమాదంగా మారుతున్న వాయుకాలుష్యంపై ఈ తరహా హెచ్చరికలు రావడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది ఆగస్టులో ప్రపంచవ్యాప్తంగా 1650 నగరాల్లో చేసిన అధ్యయనంలోనూ, అదే నెలలో అమెరికాకు చెందిన హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ ప్రపంచంలోని ఏడు వేల నగరాల్లో చేసిన పరిశీలనలోనూ వాయుకాలుష్యంలో ఢిల్లీ నగరమే అగ్రస్థానంలో ఉన్నట్లు తేలింది. దేశంలోని మిగిలిన నగరాల్లోనూ కొంచెం అటుఇటూగా తాజా నివేదికలోని పరిస్థితులే ఉన్నట్లు ఆ ఏడాది, అంతకుముందు రెండు మూడు సంవత్సరాల్లో చేసిన అధ్యయనాల్లో తేలింది. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ఏటా 20 లక్షల మంది ప్రజానీకం వాయు కాలుష్యం కారణంగా వచ్చే వివిధ రకాల వ్యాధుల బారిన పడి మరణిస్తున్నారు. దేశ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న వాటిలో వాయు కాలుష్యం ఐదవ స్థానంలో నిలుస్తోంది. డబ్ల్యుహెచ్ఓ గణాంకాల ప్రకారం దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా వంటి వాటి కారణంగా చోటుచేసుకుంటున్న మరణాల సంఖ్య మన దేశంలోనే అత్యధికం. వాయు కాలుష్యం కారణంగా ఢిల్లీలో 50 శాతం మంది చిన్నారుల ఊపిరితిత్తులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే 2019 నవంబర్‌లో అత్యున్నత న్యాయస్థానం 'నరకానికన్నా అధ్వానంగా ఢిల్లీ నగరం తయారైంది' అని వ్యాఖ్యానించింది. ఆ సమయంలోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరుణ్‌మిశ్రా 'పేలుడు పదార్థాలు అమర్చి ప్రతి ఒక్కరినీ చంపేయడం మంచిది.' అని అన్నారంటే అప్పటికే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అయినా, పాలకులలో పెద్దగా స్పందన రాలేదనడానికి ఆ తరువాత కూడా ఢిల్లీతో పాటు దేశమంతా వాయుకాలుష్యం పెరుగుతుండటమే నిదర్శనం.

వ్యక్తిగత వాహనాల వినియోగం దేశ వ్యాప్తంగా ఏడాదికేడాదికి పెరుగుతోంది. ఫలితంగా వాయు కాలుష్యం పెద్దఎత్తున పెరుగుతోంది. దీనిని అరికట్టడానికి సరి,బేసి నంబర్ల వాహనాలను రోజువిడిచి రోజు రోడ్లమీదకు అనుమతించాలన్న ఢిల్లీ ప్రభుత్వ ప్రయత్నం ఫలించలేదు. ఢిల్లీ నగరానికి చుట్టుపక్కల చెట్లు కొట్టి వేయడం, పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్న పరిశ్రమలు కాలుష్యానికి కారణమౌతున్నాయి. పరిశ్రమల్లో కాలుష్యానికి తీసుకోవాల్సిన చర్యలు అమలు కాకపోవడంతో వాయు కాలుష్యంతో పాటు యమునా నది కూడా పెద్ద ఎత్తున కాలుష్యం బారిన పడుతోంది. దేశ వ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి రైతాంగాన్ని, వారు తగలబెడుతున్న గడ్డిని



ఈ దుస్థితికి కారణంగా చిత్రీకరించడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దారుణం. కోవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించిన సంవత్సరాలలో వ్యవసాయం మినహా మిగిలిన అన్ని రంగాలు మూతపడిన సంగతి తెలిసిందే, ఆ సమయంలో ఢిల్లీతో పాటు దేశ వ్యాప్తంగా కాలుష్యం తగ్గినట్టు నిర్ధారణ కావడం గమనార్హం. ప్రభుత్వాలకు పజారోగ్యం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రజా రవాణా వ్యవస్థను గణనీయంగా మెరుగుపరచాలి. పరిశ్రమల్లోనూ, నిర్మాణ పనుల వద్ద కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలి. అడవులను పరిరక్షించడంతో పాటు, వీలైన అన్ని ప్రాంతాల్లోనూ చెట్లను పెంచాలి. ఈ తరహా చర్యలే వాయు, జల కాలుష్యాల నుండి ప్రజానీకాన్ని కాపాడుతాయి.

# మనసు పెట్టి పిల్లలకు పాఠాలు చెప్పే..

# ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడే..




పల్నాడు జిల్లా, నరసరావుపేట. సెప్టెంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.)ఎటువంటి సాంకేతికత టెక్నాలజీ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదని ఉపాధ్యాయులను వెన్నుతట్టి, ప్రోత్సహిస్తూ విద్యా బోధన పట్ల సమాజం పట్ల అవగాహన కల్పించి సమాజ శ్రేయస్సు కోసం పాటు పడేలా చేయడమే కెవిఆర్ %ఽ% జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ప్రకాష్ నగర్ లో గల భువనచంద్ర టౌన్ హాల్ లో గురువారం కెవిఆర్ %ఽ% జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారాల మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి,పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్, ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన, మరియు కె.ఎస్ తల్లిదండ్రుల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళు లర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయుల స్ఫూర్తితో తోటి ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలన్నారు. 2008 నుండి తమ తల్లిదండ్రుల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్య పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో ఫలితాలే ఉపాధ్యాయుల పని తీరుకు నిదర్శనమన్నారు. ఏది ఏమయినా పల్నాడు జిల్లా ప్రజల జీవన పరిస్థితులు విద్యా వ్యవస్థ కొంత మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు మనసుపెట్టి పిల్లలకు పాఠాలు చెప్పే ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడే అన్నారు. పల్నాడు జిల్లాకు మణిహారమైన వరికపూడిశెల ప్రాజెక్ట్ గురించి జిల్లా కలెక్టర్ కు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలకు సూచించారు. జిల్లా ప్రజలకు 60 ఏళ్లుగా ఈ ప్రాజెక్ట్ కలగా ఉందని ఎంపీ లావు చొరవతో అటవీ అనుమతులు లభించడం పట్ల ఎంపి కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పనులు మొదలయ్యేలా జిల్లా కలెక్టర్ కృషి చేయాలని కోరారు. ప్రాజెక్ట్ పూర్తయితే దుర్గి, వెల్దుర్తి,బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాలలో 1లక్ష ఎకరాలకు సాగు నీరు 100 గ్రామాలకు తాగు నీరు అందుతుందని పల్నాడు ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలతో పాటు కార్మిక కర్షకులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై కె.ఎస్ తమ దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. ప్రభుత్వ పరంగా కొన్ని అంశాలలో ప్రజా ప్రతినిధులకు ఉపాధ్యాయులకు కొంత దూరం పెరిగిందని ఉపాధ్యాయుల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై కెఎస్ లక్ష్మణరావు మాట్లాడే తీరు చాలా స్పష్టంగా ఉంటుందన్నారు. తాను ఏ గ్రామానికి పర్యటనకు వెళ్లిన తప్పనిసరిగా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాట్లాడి మైన సమస్యలు ఉంటే తెలుసుకొని పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంగ్ల మాధ్యమంపై ఉపాధ్యాయులకు శిక్షణ అవసరమైతే నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి కె ఎస్ సూచన తప్పక పాటిస్తానని హామీ ఇచ్చారు.

**ప్రభుత్వం కంటే ముందుగా ఉపాధ్యాయ దినోత్సవం.... జిల్లా కలెక్టర్..**

ప్రభుత్వం నిర్దేశించిన ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5 కంటే ముందుగా ఎమ్మెల్సీ కె.ఎస్ తన తండ్రి వర్ధంతి సందర్భంగా 2008 నుండి తమ ట్రస్ట్ ప్రతిభా పురస్కారాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకొని చేసుకోపోవడమే లక్ష్యంగా ఉంటూ ఎప్పటికప్పుడు పనితీరు మెరుగుపరుచుకోవాలి అన్నారు. పల్నాడు జిల్లా ఉపాధ్యాయుల పనితీరు బ్రహ్మాండంగా ఉందని విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను సైతం అధిగమిస్తూ రాష్ట్రంలోని పల్నాడు జిల్లాకు విద్య పరంగా ఏడో స్థానంలో నిలిపారన్నారు. శ్రీకాకుళం విజయనగరం వంటి వెనుకబడిన జిల్లాలతో పోలిస్తే జిల్లా విద్యాపరంగా బ్రహ్మాండంగా ఉందని ఉమ్మడి బ్ గుంటూరు జిల్లాతో పోల్చినప్పుడు మాత్రమే కాస్త వెనుకబాటుకు ఉన్నట్లు అనిపిస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. పదవ తరగతిలో పాఠశాల ఉత్తీర్ణ శాతంతో సంబంధం లేకుండా విద్యార్థి శక్తిసామర్థ్యాలు వెలిగితీయడమే లక్ష్యంగా మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇలా చేయడం వలన ఒక బ్యాచ్ మాత్రమే ఇబ్బంది పడుతుందని తద్వారా విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను మెరుగుపరుచుకుంటారని ఆదర్శవంతమైన సమాజం కోసం వ్యవస్థ పట్ల కఠినంగా వ్యవహరించుతున్నామన్నారు. ఏది సులువుగా రాదు అనేది విద్యార్థులు గ్రహించాలన్నారు. కొన్ని కొన్ని ప్రాంతాలలో పని చేసేందుకు ఉపాధ్యాయులు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని ప్రజలు ఉంటే ప్రజాప్రతినిధులు విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయులు ఉంటారని ప్రతి ఉపాధ్యాయుడు గ్రహించాలని సూచించారు. ఏ ప్రాంతంలోనైనా ఉపాధ్యాయులు సమర్థవంతంగా అంకితభావంతో పనిచేసి తమ శక్తి సామర్థ్యాలను చాటాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులతోపాటు ఉన్న ప్రజలు రైతులు విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పాలని ఆయా ప్రాంత అంశాలపై వారికి అవగాహన కల్పిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం ప్రతిభ పురస్కారాలకు ఎంపికైన 34 మంది ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రైవేటు పాఠశాలల కళాశాలల నిర్వాహకులను కెవిఆర్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారాల మహోత్సవంలో భాగంగా సత్కరించారు. కార్యక్రమానికి ముందుగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళారూపాలు ఆవిష్కరించిన ప్రజానాట్యమండలి కళాకారులకు ఉపాధ్యాయులు తమ వంతు సహాయ సహకారాలు అందించగా ట్రైనిటాట్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ పాతూరి కోటేశ్వరమ్మ రూ 5 వేలు బహుకరించారు.ఆగస్టు 31న పల్నాడు జిల్లా నరసరావుపేటలో %ఖ. ఎ. =.ఽ% జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 34 మందికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారాలు అందజేసిన సభలో నరసరావు పేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ ఐఏఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 400 మంది ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ ఉత్సవంలో పాల్గొనడం సంతోష కరం.

## ఫాస్ట్రాక్ బ్రాండ్ అంబాసిడర్‌గా విజయ్ దేవరకొండ




గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: భారతదేశపు ప్రతిష్టాత్మకమైన వాచ్, యాక్సెసరీస్ బ్రాండ్ ఫాస్ట్రాక్ తమ కొత్త బ్రాండ్ ప్రచారం 'బీ బోత్'తో మళ్లీ యువత నాడిని పట్టుకుంది. విరుద్ధమైన ఆలోచనలు, నమ్మకాలు, వైఖరులను కలిగిన యువత యొక్క అప్రయత్నపు నిర్ణయాలను ఈ ప్రచారం వేడుకగా జరుపుకుంటుంది. బీ బోత్ ద్వారా, ఫాస్ట్రాక్ ఈ కొత్త యుగాన్ని యువత యొక్క అన్ని వ్యక్తీకరణలను మరీ ప్రత్యేకంగా ఫ్యాషన్ లతో స్వాగతించింది. ఈ ప్రచారంలో దేశమంతా ఇష్టపడే యువ సూపర్ స్టార్ విజయ్ దేవరకొండ ఇప్పుడు ఫాస్ట్రోక్ బ్రాండ్ అంబాసిడర్ గా కనిపించనున్నారు.

## కార్పొరేట్ స్కూల్స్ కి అతీతంగా "సర్కార్ బడిలో" క్రీడలలో శిక్షణ..

**మట్టిలో మాణిక్యలను వెలికితీసిన పిఈటి వెంకటేష్..**



శ్రీ సత్యసాయి జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి : పుట్టపర్తి నియోజకవర్గం ఒడిసి మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2019-20వ సంవత్సరం లో జరిగిన గ్రిక్స్ టోర్నమెంట్ నందు బాలికల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ గెలిచిన సందర్భంగా ఘనంగా సన్మానించరు. సర్కార్ బడిలో చదువుకుంటూ క్రీడలలో కూడా సత్తా చాటిన విద్యార్థినిలను తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని జగ్గంపేట నుండి తంటికొండ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట గ్రామదేవత శ్రీ రావులమ్మ తల్లి గుడి నుండి గోకవరం మండలం తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులతో కలిసి మహా పాదయాత్ర చేబడుతున్నట్లు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠంశెట్టి శ్రీదేవి సూర్యచంద్ర తెలిపారు.శనివారం ఉదయం 6 గంటలకు జగ్గంపేట శ్రీ రావులమ్మ తల్లి గుడి వద్ద జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గోత్ర, నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది అని అనంతరం మహా పాదయాత్రగా బయలుదేరి జె.కొత్తూరు మీదుగా రాజపూడి గ్రామం చేరుకొని స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తామని అలాగే రాజపూడి జనసైనికుల ఆధ్వర్యంలో హై స్కూల్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన జెండా దిమ్మను ఆవిష్కరించి వెంగయమ్మపురం, మల్లిసాల గ్రామాల మీదుగా సింగరమ్మ తల్లి దేవాలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేస్తామని అనంతరం అక్కడే మల్లిసాల గ్రామ జనసైనికులు ఏర్పాటు చేసిన సహాపంక్తి భోజనాలలో పాల్గొని జగ్గంపేట నియోజకవర్గ జన సైనికులతో కలిసి భోజనం చేస్తామని తర్వాత జగన్నాధపురం, కొత్తపల్లి, గోకవరం మీదుగా సాయంత్రానికి తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు చేరుకొని మన అధినేత పవన్ కళ్యాణ్ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది అని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ పాఠంశెట్టి శ్రీదేవి సూర్యచంద్ర తెలిపారు. కావున మన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టే ఈ మహా పాదయాత్రలో జగ్గంపేట నియోజకవర్గం లోని జనసేన నాయకులు జన సైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పాఠంశెట్టి శ్రీదేవి సూర్యచంద్ర విజ్ఞప్తి చేశారు.

## ఎల్ ఆర్ (లోడ్ రిలీఫ్) పేరుతో కరెంట్ కోతలతో ఎండుతున్న పంటలు.. మండుతున్న ఎండలు



నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి : ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై నాగ శేషు మాట్లాడుతూ సమయపాలన లేకుండా కరెంటు కోతలు ఆపై దోమల వాతలు విష జ్వరాలతో అల్లాడుతున్న రైతులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు చిన్న పిల్లలు ఒకవైపు వర్షాలు లేక ఎండలు మండుతుంటే మరోవైపు సమయపాలన లేకుండా కరెంటు కోతలతో రైతుల నడ్డి విరుస్తున్నారు రైతులకు నాణ్యమైన పగలు 9 గంటల కరెంటు అందిస్తామని గొప్పలు చెప్పుకోవడమే కానీ కనీసం మూడు గంటలు కూడా ఇవ్వలేకపోతున్నారంటే వారి చేతకానితనానికి నిదర్శనం ఈ రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలంలోనే కరెంటు సక్రమంగా అందించ లేకుంటే వచ్చే ఎండాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించుకోవాలి. అవగాహన లేని వ్యక్తులకు ఒక్క ఛాన్స్ పేరుతోఅవకాశం ఇస్తే రాష్ట్రంలో 85% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే ఇబ్బందులకు గురవుతున్నారు అన్నది అక్షర సత్యం రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలు పగలంతా కష్టపడి రాత్రులు ఇల్లు చేరుకొని నిద్రకు ఉపక్రమిస్తారు మరి అలాంటిది రాత్రులే సమయపాలన లేకుండా కరెంట్ కట్ చేస్తే పేదల జీవితాలు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ గుడిసెలలో నిద్రిస్తే వారికి తెలుస్తుంది బలిసినోడు ఇన్వేటర్ తో సోలార్ తో కాలం వెళ్ళదీస్తే లేనోడు కరెంటు నమ్ముకుని ఉంటాడు సక్రమంగా కరెంట్ అందించాలని అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాం ఇకనైనా అధికారులు నాయకులు తమ తప్పిదాలను తెలుసుకొని విద్యుత్ సక్రమంగా సరఫరా చేయాలని అలాకాకుండా ఎల్ ఆర్ (లోడ్ రిలీఫ్ )పేరుతో కాలయాపన చేస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్ స్టేషన్లను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం

## పండుగ వాతావరణంలో నూతన పింఛన్ల పంపిణీ: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి శాచ్యురేషన్ పద్ధతిలో పింఛన్ అందజేస్తున్నట్లు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 63వ డివిజన్ వడ్డెర కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. కొత్త పింఛన్లు అవ్వాతాతల ముఖాల్లో వెలుగులు నింపాయని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీన రాష్ట్రంలోని 64 లక్షల కుటుంబాలలో వైఎస్సార్ పింఛన్ కానుక పథకం పండుగ వాతావరణం తీసుకొస్తోందన్నారు. చంద్రబాబు గత ఐదేళ్ల పాలనలో ఒక్క కొత్త పింఛన్ ఇచ్చిన దాఖలాలు లేవని కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏటా రెండు పర్యాయాలు నూతన పింఛన్లు అందిస్తున్నట్లు వెల్లడించారు.ప్రజాసంకల్ప యాత్ర ద్వారా వృద్ధులు, దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి రాగానే పింఛన్లను రూ.2,000కు పెంచుతానని 2017 జూలై 8వ తేదీన గుంటూరులో నిర్వహించిన సభలో ప్రకటించారని మల్లాది విష్ణు గుర్తుచేశారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా జరిగిన ఆ ప్లీనరీలో పింఛన్ల పెంపు సహా నవరత్నాల పథకాలను అమలు చేస్తామని స్పష్టంగా చెప్పారన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెనువెంటనే రూ.2,250కు పెంచడంతో పాటు 2022 జనవరిలో రూ.2,500కు., ఈ జనవరిలో రూ.2,750కి పెంచుకుంటూ వచ్చారని తెలిపారు. అంతే కాకుండా పింఛన్ అర్హతను 65 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు తగ్గించడం ద్వారా ఎన్నో లక్షల మందికి నూతన పింఛన్లు తీసుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.తెల్లవారుజామున 6 గంటల నుంచే పింఛన్ దారులు ఎక్కడ ఉంటే అక్కడికి వాలంటీర్లు వెళ్లి పింఛన్ డబ్బును అందజేస్తున్నట్లు తెలియజేశారు. కనుక మాటల ప్రభుత్వానికి, చేతల ప్రభుత్వానికి మధ్యగల వ్యత్యాసాన్ని గమనించాలని ప్రజలను కోరారు.

## భవిత కేంద్రాలలో తాత్కాలిక /ఒప్పంద ప్రాతిపదికన నియామకాలు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్షా సొసైటీ (పాఠశాల విద్యాశాఖ) ద్వారా నిర్వహించబడుతున్న భవిత కేంద్రాలలో ఖాళీగా ఉన్న సహిత విద్యా రిసోర్స్ పర్సన్స్ పోస్టులను తాత్కాలిక / ఒప్పంద ప్రాతిపదికన ఒక సంవత్సరం కాలానికి భర్తీ చేయుటకు అర్హులైన మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనది. ఖాళీల వివరాలు:396 ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తులను http.apie.apcfss.in వెబ్ సైట్ ద్వారా రూ.100/- దరఖాస్తు రుసుము చెల్లించి తేది 04-09-2023 నుండి 18-09-2023 తేదీ 11.59 PM వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఆఫ్ లైన్ / ఫిజికల్ దరఖాస్తులు స్వీకరించబడవు. వయోపరిమితి: ఓపెన్ కేటగిరి అభ్యర్థులకు 18-42 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 సంవత్సరాలు, మాజీ సైనిక ఉద్యోగులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు వయోపరిమితి సడలింపు కలదు. జిల్లాల వారీగా పోస్టుల ఖాళీలు మరియు విద్యార్హత వివరాలను http.apie.apcfss.in వెబ్ సైట్ నందు ఉంచబడిన పూర్తి నోటిఫికేషన్ ద్వారా పొందవచ్చు. అభ్యర్థులకు మెరిట్ లిస్టు జాబితాకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నచో సంబంధిత జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయాన్ని సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

# ఘనంగా ఎల్ఐసి 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గోకవరం సెప్టెంబర్ 1 ప్రజా పాలన: గోకవరం ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బ్రాంచ్ మేనేజర్ కే విద్యాసాగర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ 1956వ సంవత్సరం సెప్టెంబర్ ఒకటవ తేదీన సుమారు ఐదు కోట్ల రూపాయలతో ప్రారంభించబడిన ఎల్ఐసి సంస్థ. దినదిన అభివృద్ధి చెంది ఇప్పటికి 5 లక్షల కోట్ల నికర ఆస్తులు కలిగి,40 కోట్ల పాలసీదారులతో 2048 బ్రాంచీలు,15 70 సాటిలైట్ ఆఫీసులు,ఎనిమిది జోనల్ ఆఫీసులు,113 డివిజన్ ఆఫీసులు,ఒక లక్ష ఇరవై వేల మంది ఉద్యోగులతో, 13 లక్షల 50 వేల మంది ఏజెంట్లతో శాకోప,శాఖ లుగా విస్తరించి భారతదేశంలో ఇన్సూరెన్స్ రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న ఏకైక సంస్థ భారత జీవిత బీమా సంస్థని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి నడిపించిన ఎలిపే శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలు ఏడు రోజులు జరుగుతాయని,రెండవ తేదీన 300 మొక్కలు నాటే కార్యక్రమం,నాలుగవ తేదీన పాఠశాల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు, ఐదవ రోజు గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం మరియు భారీ ర్యాలీ,ఏడవ రోజు ఆవిర్భావ దినోత్సవ ముగింపోత్సవం ఘనంగా జరుగుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సంస్థలో 33 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు అందిస్తున్న పి చిన్నబ్బాయిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ బి ఎం ఏ ప్రసన్నకుమార్,ఆఫీసర్స్ స్వరాజ్యలక్ష్మి,వెంకటరావు,ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ చక్ర శ్రీను,సెక్రెటరీ విజయ్,అరసాల ఆనంద్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ బి సుదీర్ ప్రసాద్,పి దుర్గయ్య,చంద్రమౌళి ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రెటరీ నాగారపు నాగరాజు,చోడి శెట్టి గోపీనాథ్ గుప్తా,తలారి సూర్య ప్రకాష్ రావు, తాటికొండ సుబ్రమణ్యం, గోలి బాబ్జి,మనిముక్కల రామకృష్ణ,పడమటి నాగేశ్వరరావు,కరిబండి నాగేశ్వరరావు,మెప్పెల్లి జయరాజు మొదలైన ఏజెంట్లు పాల్గొన్నారు.

# అత్తలూరు ఆర్గానిక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ జాతీయ అవార్డుకు ఎంపిక!



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.): రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి .విజయ్ కుమార్ సారధ్యంలో పల్నాడు జిల్లాలోని అమరావతి మండలానికి చెందిన అత్తలూరు పాలెం ఆర్గానిక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్స్ కు 2023 సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయ మార్కెట్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కు జై విక్ ఇండియా జాతీయ అవార్డుకు ఎంపిక అయినట్లు తెలిపారు. అత్తలూరు పాలెం ఆర్గానిక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ 2021 సంవత్సరములు మార్కెటింగ్ ప్రారంభించి ధాన్యం, చిరుధాన్యాలు, కూరగాయలు, పాలు, పెరుగు, అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ విధానాలకు సంబంధించినటువంటి ఘనజీవామృతం, జీవామృతం, అజ్ఞాస్త్రం, పంచగవ్య, నీమాస్త్రం, పలు రకాల కషాయాలను రైతులకు అందజేయడం అదేవిధంగా ఆ గ్రామంలోని 450 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం విధానాలు పాటిస్తూ వరి, మిరప, కూరగాయలు పంటలను పండిస్తూ వారి వద్ద ఉన్న సేంద్రియ ఆహార ఉత్పత్తులను నేరుగా అత్తలూరు ఆర్గానిక్ కంపెనీ వారే కొనుగోలు చేసి మార్కెట్ చేయడం జరుగుతుంది. సెప్టెంబర్ 7వ తేదీన బయో ప్యాచ్ ఇండియా నేచురల్ ఎక్స్ ప్రో న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమానికి అత్తలూరు రైతు ఉత్పత్తి దారుల సంఘానికి అధ్యక్షులు అయిన జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి గారు ఈ జాతీయ అవార్డును న్యూ ఢిల్లీ లో స్వీకరించడం జరుగుతుందని పలనాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె .అమలుకుమారి పత్రికా ప్రకటనలో తెలిపారు.

# పెన్షన్ దారులకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి: సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెన్షన్ దారులకు అండగా ఉంటూ కుటుంబ పెద్దగా వారిని ఆదుకుంటున్నారని సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్లపాడు శివయ్య హర్షం వెలుబుచ్చారు. శుక్రవారం నాడు ఏర్పేడు సచివాలయంలో నూతన పెన్షన్లను పంపిణీ చేశారు ఏర్పేడు మండలంలో అత్యధికంగా మండల కేంద్రమైన ఏర్పేడులో 9 పెన్షన్లు మంజూరయ్యాయని శివయ్య తెలిపారు. పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లను ఇవ్వడం కోసం సచివాలయ వ్యవస్థ ద్వారా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషిని శివయ్య కొనియాడారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ నాగూర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతులు పంటలను సాగు చేయటం వలన పంటకు ఆశించే పురుగులు తెగుళ్లు దూరం చేసుకోవచ్చు.

**పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమలకుమారి**



పల్నాడు జిల్లా బ్యూరో .నరసరావుపేట. సెప్టెంబర్ 1 ((ప్రజా పాలన ప్రతినిధి.): ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతులు పంటలను సాగు చేయటం వలన పంటకు ఆశించే పురుగులు తెగుళ్లు దూరం చేయవచ్చని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమలకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె. అమల కుమారి మాట్లాడుతూ పొలంబడి కోసం ఎంపిక చేసినటువంటి ఫీల్డ్ లో తప్పని సరిగా 5 ఎకరాలు, పురుగులు మరియు తెగుళ్ల సస్య రక్షణ ప్రయోగాల కోసంలో 10 ఎకరాలు కంపాక్ట్ బ్లాక్ 100శాతం పూర్తిగా ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఎక్కడైనా పిఎండిఎస్ వేయలేని పరిస్తితుల లో అంతర పంటలు తప్పని సరిగా వేయించాలని, ప్రకృతి వనరుల కేంద్రం షాప్ లు తప్పని సరిగా ప్రతి గ్రామ సమాఖ్య పరిధిలో లో ఉండాలని, ప్రతి గ్రామస్థాయి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కషా యాల గురించి శిక్షణ ఇవ్వాలని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం పీల్డ్ అంటే అంతర పంటలు,బ్రొడర్ క్రాప్ తప్పని సరిగా ఉండాలని చెప్పడం జరిగింది. డివిజన్ వారిగా ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళిక గురించి , ఏ గ్రేడ్ మీరాభి మోడల్, ఏటీఎం మోడల్ విధానాల గురించి ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా%వా2వా% కిట్స్ కి అవసరమైన విత్తనాలన్నీ రైతు భరోసా కేంద్రాలు అందుబాటులో ఉంచడం తయారీ, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అధిక ధరలకు మార్కెటింగ్ అవకాశాల గురించి తెలియజేయడం జరిగింది. ప్రత్తి, మిరప, కంది,వరి లో కంపాక్ట్ బ్లాక్ మోడల్,యునివర్సిల్ మోడల్, క్యాడర్ మోడల్స్ గురించి వివరించటం జరిగింది. అంతర పంటలు సరిహద్దు పంటలు ఆకర్షక పంటలు రక్షక పంటలు మొదలైనవన్నీ ప్రతి ప్రకృతి వ్యవసాయ రైతు పొలంలో ఉండే విధంగా చూడాలని సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. మార్కెటింగ్ ఎన్ ఎఫ్ ఏ పున్నారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించినటువంటి ఆహార ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్ ఉందని, జిల్లాలోని పలు రకాల ఆహార ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు, రిలయన్స్, అముల్ ,సంస్థలు ముందుకు వస్తున్నాయని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ప్రేమ రాజు, ఎన్ ఎఫ్ ఏ లు అప్పలరాజు, సౌజన్య నందకుమార్, భవాని రాజ్ సైదయ్య ,మేరీ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నాలుగు లక్షల తో డ్రైనేజీల నిర్మాణం

**ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు వెల్లడి**



గోకవరం సెప్టెంబర్ 1 ప్రజా పాలన: ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆదేశాలతో అభివృద్ధి పనులు వేగవంతంగా చేస్తున్నట్లు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు. శుక్రవారం గోకవరం బంగాళా పేట వీధులను ఎంపీపీ పరిశీలించారు. ఈ వీధులో డ్రైనేజీలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, మురుగునీరు పోయే దారి లేదని, డ్రైనేజీలు నిర్మించాలని స్థానికులు కోరారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు డ్రైనేజీలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ రెండు డ్రైనేజీలు నిర్మిస్తామని, సుమారు నాలుగు లక్షల తో నిర్మిస్తామని ఈ వారంలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.

# కష్టపడే మనస్తత్వం ఉన్న విద్యార్థులు తప్పక విజయం సాధిస్తారు

**కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మానాయుడు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట రూరల్. సెప్టెంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి.): ప్రతి విద్యార్థి మారుతున్న పరిస్తితులకు అనుగుణంగా క్రమశిక్షణతో తన విజ్ఞానాన్ని పెంచుకొవాల ని కళాశాల చైర్మన్ బొ ల్లా బ్రహ్మానాయుడు అన్నారు. స్థానిక జొన్నలగడ్డ వద్ద గల తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ నందు బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తేది.ఎ 1-09-2023 (శుక్రవారం) అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ సభకు కళాశాల ప్రిన్సిపాల్ డా' వైవి నారాయణ అధ్యక్షత వహించి విద్యార్థులను వారి తల్లితండ్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, కళాశాల లోని సౌకర్యాలు, ప్రయోగశాలలు భావవ్యక్తీకరణ, పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పెంపొందుటకు డిజిటల్ క్లాసు, తదితర కార్యక్రమాల గురించి విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కళాశాలలో చేర్పించినంతనే తల్లిదండ్రుల భాధ్యత తీరిపోదని, వాళ్ళు ప్రతిరోజూ కళాశాలకు హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిల్లలతో కాసేపు గడపాలని అప్పుడే వారికీ భాద్యతలు తెలిసి వస్తాయని చెప్పారు. కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మానాయుడు, ప్రసంగిస్తూ, ముందుగా తల్లితండ్రులకు శుభాకాంక్షలు తెలిపి, తాము కళాశాల స్థాపించుట వెనుక గల ప్రధాన లక్ష్యం, కళాశాల విద్యార్థుల ప్రయోజనార్థం చేపట్టిన పలు కార్యక్రమాలు వివరిస్తూ, విద్యార్థులకు బంగారు భవిత అందించటమే తమ ప్రధాన ఆశయంగానూ, విద్యార్థులకు 100% ప్లేస్ మెంట్స్ యిస్తామని తెలిపి, ఈనాటి విద్యార్థులే రేపటి పౌరులు అని, కఠోర సాధన, కష్టపడే మనస్తత్వం ఉన్న విద్యార్థులకు వాళ్ళు తప్పకుండా విజయం సాధిస్తారని ఆయన విద్యార్థులను చైతన్యపరిచారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ మామీద నమ్మకం ఉంచిన తల్లితండ్రులకు వారి నమ్మకాన్ని నిలబెడతామని మరియు విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది, వారిని ఉన్నతంగా తయారు చేయుటకు కావలసిన అన్నీ రకాల సౌకర్యాలు, వసతులను రాజి పడకుండా నిర్వహిస్తామన్నారు. ప్రతి విద్యార్థి మారుతున్న పరిస్తితులకు అనుగుణంగా క్రమశిక్షణతో తన విజ్ఞానాన్ని పెంచుకొని జీవితంలో మంచి ఉపాధిని మరియు ఉన్నత స్థాయిని పొందగలరని విద్యార్ధిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమము లో కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మానాయుడు, సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రావెల సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ నల్లబోతుల వెంకట్రావు, వివిధ విభాగాల అధిపతులు, టి జగదీష్, టిపిఓ సాంబశివరావు, విజయ్ కుమార్, మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు నూతనంగా కళాశాలలో చేరే విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అప్సర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



చిత్తూరు జిల్లా, గంగాధర్ నెల్లూరు నియోజక వర్గం, కార్వేటి నగరం మండలం (ప్రజాపాలన) కార్వేటినగరం ముస్లిం కాలనీకి చెందిన అప్సర్ అనే యువకుడు ఇటీవల బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. కాలుకి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ థామస్ , నౌషద్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు మండల అధ్యక్షుడు చెంగల్ రాయ్ యాదవ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, జిల్లా కార్యనిర్వాహన కార్యదర్శి బీగాల రమేష్ ,మురళి, కుప్పయ్య, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# అయ్యన్నపాత్రుడు అరెస్ట్ అక్రమం: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ సెప్టెంబర్1 ప్రజా పాలన ప్రతినిధి: మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు అరెస్టుపై మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆమె కార్యాలయంలో పత్రికా ముఖంగా మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు అరెస్ట్ అక్రమమని తీవ్రంగా మండిపడ్డారుఅరెస్టులతో మా గొంతు నొక్కలేవు జగన్ రెడ్డన్నారు అయ్యన్నపాత్రుడు అరెస్ట్ సైకో పాలనకి పరాకాష్ట. అన్నారుఅయ్యన్న వ్యాఖ్యలే రెచ్చగొట్టే వ్యాఖ్యలు అయితే సిఎంగా ఉం డి జగన్, వైసిపి నేతల వ్యాఖ్యలు రెచ్చగొట్టే వ్యాఖ్య లు కావా అని ప్రశ్నించారుప్రజల గళాన్ని వినిపిస్తున్న అయ్యన్న గారి అరెస్ట్ ని తీవ్రంగా ఖండిచారు.

# నూతన గ్రామ సచివాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలోఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



కంచికచర్ల సెప్టెంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని కీసర గ్రామంలో 40 లక్షల రూపాయల వ్య యంతో చేపట్టిన నూతన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామ సచివాలయాల్లో ప్రజలకు అందుబాటులో 600 రకాల ప్రభుత్వ సేవలు ఉంటాయన్నారుఇంటి ముం దుకే ప్రభుత్వ పాలన తీసుకువచ్చి. పారదర్శక పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డిదన్నారు ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్ ని గ్రామ వైసిపి నాయకులు పరిటాల రాము తదిత రులు ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో స్థా నిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ధరలు తగ్గించాలని సంతకాల సేకరిస్తున్న మున్సిపల్ కార్మికులు



నందిగామ సెప్టెంబర్ ఒకటి ప్రజా పాలన ప్రతినిధి పె రిగిన నిత్యవసర వస్తువుల ధరలను ప్రభుత్వం త గ్గించాలని నందిగామ మున్సిపల్ కార్మికుల ఆధ్వ ర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం మొదలుపె ట్టా రు ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ని రసిస్తూ అధిక ధరలో విద్యుత్ చార్జీలువిద్యుత్ చా ర్జీ లు తగ్గించాలని ,స్మార్ట్ మీటర్లు వద్దు సర్దుబాటు చార్జీ లు రద్దు చేయాలని 400 రూపాయలకే గ్యాస్ ఇవ్వా లని సంవత్సరానికి మూడుసిలిండర్లు ఉచితంగా ఇ వ్వాలనికార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం క ల్పించాలనికార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ క ల్పించాలని వారు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సలికేటి నరేష్ ,దసవరపు సైదా ,పిచ్చియ్య , ప్రసాద్,చిన్నమ్మా యి ,నాగరాజు కార్మికులు పాల్గొన్నారు.

# 424రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట సెప్టెంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి ప ట్టణంలోని గత 424 రోజులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీరా మ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో అన్నా క్యాం టీన్ కొనసాగిస్తూ పలువురికి పేదలకు అన్నదానాన్ని చేస్తూ వస్తున్నారు అదే క్రమంలో శుక్రవారం రోజు కూ డా పేదలకు అన్నదానాన్ని గావించారు శుక్రవారం మా జీ మున్సిపల్ చైర్మన్ అయిన శ్రీరాం సుబ్బారావు,సూ ర్యకాంతం (సునీత) వివాహ వార్షికోత్సవం సందర్భం గా అన్న క్యాంటీన్ లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసి నారుఅదేవిధంగాగజ్జా వెంకటేశ్వర్లు గౌడ్ పేరున వారి భార్య గారైన గజ్జా తిరపతమ్మ మరియు వారి కొడు కు, కోడలు గజ్జా గోపయ్య, నాగజ్యోతి మరియు మన వళ్లు గజ్జా తరుణ్, సుబ్బు, చైతన్య వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారుఈ అ న్నదాన కార్యక్రమాన్ని టిడిపి జాతీయ కోశాధికారి శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య శ్రీరామ్ చిన్నబాబు, మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కుంచపర్తి నాగేశ్వరరావు, కాటగాని స్వా మి గౌడ్ గార్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు.

# యువగళంకు అపూర్వ స్పందన



పల్నాడు జిల్లా బ్యూరో. నరసరావుపేట. సెప్టెంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర సాహస యాత్రగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో గురువారం నరసరావుపేట పట్టణంలో పెద్ద ఎత్తున సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నుండి పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు.పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, తీన్మార్ దరువుల మధ్య పాదయాత్ర కొనసాగింది. మిగిలిన పాదయాత్ర కూడా విజయవంతంగా కొనసాగాలని మల్లమ్మ సెంటర్ లోని వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలుగు మహిళలు టీడీపీ నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రకు పోలీసులు,ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించినప్పటికీ వాటిన్నంటినీ అధిగమిస్తూ నారా లోకేష్ ముందుకు సాగినట్లు తెలిపారు.200 రోజులుగా సాగుతున్న యువగళం పాదయాత్ర 77 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2710 కి.మీ.లు పూర్తి చేసుకున్నట్లు చెప్పారు.జన ప్రభంజనాన్ని తలపిస్తూ రెట్టించిన ఉత్సాహంతో పాదయాత్ర ముందుకు సాగుతోందన్నారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజా నీరాజనాలతో సాగుతున్న యువగళం పాదయాత్రతో జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం తప్పదన్నారు.కాళ్ళు,చేతులకు బొబ్బలు వచ్చినా లెక్కచేయకుండా కష్టాల్లో ఉన్న ప్రజల చెంతకు చేరేందుకు లోకేష్ ఏమాత్రం వెనకడుగు వేయడం లేదన్నారు.లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపటంతో పాటు ముఖ్యమంత్రి,వైసీపీ నాయకుల అవినీతి,అక్రమ పాలనను ఎండగడుతున్నారన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని కోరుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు తీసుకు వచ్చిన మేనిఫెస్టోతో ప్రజలకు ఊరట లభిస్తుందన్నారు.అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి రూ 15 వేలు చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తారని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు వారికి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు 1500 రూపాయలు, మహిళలకు సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రైతులకు సంవత్సరానికి అన్నదాత పథకం ద్వారా 20 వేల రూపాయలు,బీసీలకు రక్షణ చట్టం అమలు చేయడం జరుగుతుందన్నారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వారందరికీ తాను ఉన్నానన్న భరోసా కల్పిస్తూ 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నారా లోకేష్‌కు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంఘీభావ పాదయాత్రలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు,రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్,నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్,రొంపిచర్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పులికూరి జగ్గయ్య,జిల్లా నాయకులు కుమ్మేత కోటి రెడ్డి,శాఖమూరి మారుతి,దాసరి ఉదయ్ శ్రీ,మైనార్టీ నాయకులు మన్నన్ షరీఫ్,మీరవాలి, మబు,మొహమ్మద్ రఫీ,మహిళా నాయకులు మానుకొండ జాహ్నవి,కనుమూరి లక్ష్మి,కాంద్రతి సాంబయ్య, చింతిరాల బాలు మరియు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు, మహిళలు,పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్టీ కాలనీలలో యువ నేస్తం అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం: నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ప్రదీప్ కుమార్



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : ఏర్పేడు మండలం రాజుల పాలెం ఎస్టీ కాలనీలో ఉన్న యువనేస్తం అసోసియేషన్ యొక్క ఆఫీస్ ని నెహ్రూ యువకేంద్రం చిత్తూరు జిల్లా యువజన అధికారి వై. ప్రదీప్ కుమార్ గారు సందర్శించి యువ నేస్తం అసోసియేషన్ ఎస్టీ కాలనీలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన అధికారి వై. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ 2020 వ సంవత్సరం నుంచి యువనేస్తం అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాలను గమనిస్తున్నామని, ముఖ్యంగా గత సంవత్సరం నుంచి ఈ సంస్థ పలు ఎస్టీ కాలనీలలో విద్యాభివృద్ధి కోసం అక్కడున్న పిల్లలకు సాయంత్రం పూట బడులు నిర్వహిస్తూ వారికి ప్రోత్సాహకంగా విద్యా సామాగ్రి మరియు దుస్తులను ఇస్తూ గిరిజనులను ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు తెలుపుతున్నామని, అలాగే మా నెహ్రూ యువ కేంద్రం ద్వారా కూడా తగిన తోడ్పాటును అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ ఏర్పేడు మండల కోఆర్డినేటర్ అరుణ, సభ్యులు మధు, వాణి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న.. బొల్లినేని



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పాపానాయుడుపేట పంచాయతీ వాస్తవ్యులు దొండపాటి వెంకటేశ్వర్లు ఏర్పేడు మండలంలో నూతనంగా గృహాన్ని నిర్మించడం జరిగింది. ఈ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జె.కె స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథం నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని దొండపాటి వెంకటేశ్వర్లు దంపతులకు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొండపాటి వెంకటేశ్వర్లు నూతన గృహాన్ని నిర్మించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తమకంటూ సొంత గృహాన్ని నిర్మించుకొని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి మండలాధ్యక్షుడు కామేష్ యాదవ్, బొల్లినేని జగన్నాథం నాయుడు అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాతమ్మకు సారె సమర్పించిన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి, సెప్టెంబర్ 01, (తిరుపతి రూరల్ మండలం): మంగళం సమీపంలోని విట్ట గాంధీ పురంలో కొలువుదీరిన శ్రీ మాతమ్మకు శుక్రవారం సారె సమర్పించిన తుడా ఛైర్మెన్, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్న మోహిత్ రెడ్డి, ఘనంగా స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు, భక్తులు. ప్రత్యేక పూజలు నిర్వహించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ప్రజలను చల్లగా చూడాలంటూ శ్రీ మాతమ్మని ప్రార్థించిన తుడా ఛైర్మెన్.

## సమాజహితం కోసం నిరంతరం తపించే మంచి మనిషి రఘురామ్: సి ఐ సూరి అప్పారావు




జగ్గంపేట, నిరంతర విద్యార్థిగా ఉంటూ, సమాజానికి ఉపయోగపడే జ్ఞానాన్ని సంపాదిస్తూ, సమాజహితం కోసం నిరంతరం తపించే మంచి వ్యక్తి ఒమ్మి రఘురామ్ అని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సూరి అప్పారావు అన్నారు. జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇ. చంద్ర నాయుడు గారి అధ్యక్షతన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ సోషల్ వర్క్ లో గోల్డ్ మెడల్ సాధించినందుకు ఈరోజు అభినందన సభ జరిగింది, ఈ కార్యక్రమంలో సి ఐ సూర్య అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, చదువులో రఘురామ్ చాలా మందికి ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో నేను కూడా ఒక పీజీ చదవాలని అనుకుంటున్నానని అన్నారు. ప్రిన్సిపాల్ ఇ చంద్రనాయుడు మాట్లాడుతూ రఘురామ్ విద్యారంగంలో శ్రీమంతుడు అని అన్నారు, డిగ్రీ కళాశాల అభివృద్ధికి రఘురామ్ ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. రఘురామ్ మాట్లాడుతూ విద్యార్థులు నాలుగు రకాల స్కిల్స్ నేర్చుకోవాలి, ఆ నైపుణ్యాలు మనిషి ఎదుగుదల ఎంతగానో ఉపయోగపడతాయన్నారు, విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ రఘురామ్ మాకు స్ఫూర్తి అని ఆయన వల్ల చాలా విషయాలు తెలుసుకున్నామన్నారు, రఘురామ్ ని సి ఐ, ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు శాలువాలతోను, పులదండలతో సత్కరించి జ్ఞాపిక బహుకరించారు.

## సత్తెనపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకల్లో భాగంగా ఈరోజు సత్తెనపల్లి పట్టణంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు,తిరుమల శెట్టి మల్లేశ్వరి గారు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ....పవన్ కళ్యాణ్ గారి అభిమానులు అంటే సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటారని అందులో భాగంగానే ఈ రోజున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.. రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడొచ్చు అని తెలియజేశారు. ప్రతి వ్యక్తి కూడా రక్తదానంచేసే గుణాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు...అలాగే రేపు రెండవ తారీకు కూడా జనసేన పార్టీ సత్తెనపల్లి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో సిరిగిరి మణికంఠ, రాడ్ల శ్రీనివాసరావు, రాజుపాలెం మండలం ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి,తిరుమల శెట్టి సాంబ, తిరుమల శెట్టి గోపి, పోతంశెట్టి హరీష్ ,షేక్ కాజా, మాలపాటి సౌజన్య, పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుపై తెదేపా వినతిపత్రం



నరసాపురం, సెప్టెంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం నియోజవర్గంలో ఒక్కొక్క పోలింగ్ బూత్ పరిధిలో 100 ఓట్లు చొప్పున నియోజకవర్గంలో మొత్తం పదివేల ఓట్లను తొలగించాలని స్థానిక ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఒక దినపత్రికలో వచ్చిన కథనంపై స్పందించిన నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అక్రమంగా ఓట్లను తొలగించడంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో ఓట్లు తొలగించే సమయంలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లకు, పార్టీ సభ్యులకు సమాచారం ఇవ్వాలని, అర్హత ఉన్న ఓట్లను అక్రమంగా తొలగించరాదని ఈ సందర్భంగా వారు సబ్ కలెక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, సంకు భాస్కరనాయుడు, పొన్నాల నాగబాబు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, జోగి పండు, పాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు రిఫ్లెక్టర్స్ వాడాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తే టి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 1 (ప్రజా పాలన ప్రతి నిధి): రోడ్డు ప్రమాదాల నివారణకు రిఫ్లక్టర్స్ వాడాలి - యల్. శివశంకర్ పల్నాడు జిల్లా కలెక్టర్.శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో పల్నాడు జిల్లా కలెక్టర్ యల్. శివశంకర్ అధ్యక్షుతన జరిగిన పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం లో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారణకు పలు సూచనలు చేశాము అని తెలిపారు. ముఖ్యముగా రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ పై కాలేజీ ల లో అవగహన కలిపించటానికి తగు ఆదేశాలు ఇవ్వాలి అని కోరాము అని పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ చైర్మన్ ని కోరాము అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ యల్. శివశంకర్ మాట్లాడు తూ వాహన దారులు తప్పనిసరిగా "రిఫ్లక్టర్స్"వాడాలి అని పేర్కొన్నారు.దీనికి సంబందించిన పోస్టర్ కలెక్టర్ యల్. శివశంకర్ చేతులు మీదుగా ఆవిష్కరణ జరిగింది అని పద్మజ తెలిపారు. ఈ సమావేశం లో రహదారులు భవనాలు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. రాజా నాయక్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురామతో కొవ్వలి భేటీ



నరసాపురం, సెప్టెంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : అమెరికా నార్త్ కరోలినాలోని చార్లెట్ నగరంలో నరసాపురం పార్లమెంటు సభ్యుడు కనుమూరి రఘురామ కృష్ణంరాజు శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, ఎన్నారై కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పాల్గొని ఎంపీ రఘురామ కృష్ణంరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ తన చిరకాల మిత్రులు, శ్రేయోభిలాషులను కలుసుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఎంపీ రఘురామ కృష్ణంరాజుతో కొవ్వలి రామ్మోహన్ నాయుడు చర్చించినట్లు రామ్మోహన్ నాయుడు కార్యాలయ వర్గాలు తెలిపారు.

## కరెంట్ కోతలపై ఉద్యమం తప్పదు. విద్యుత్ ఎఈకి వినతిపత్రం అందజేసిన తెలుగు తమ్ముళ్లు



గోకవరం ప్రజా పాలన సెప్టెంబర్ 1: మండలంలో గత కొంతకాలంగా విద్యుత్ కోతలతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలుగు తమ్ముళ్లు ఆరోపించారు. కరెంటు కోతలకు నిరసనగా ప్రజా ఉద్యమం చేపడతామని. మండల తెలుగు తమ్ముళ్లు శుక్రవారం విద్యుత్ ఏఈ అశోక్ కు వినతి పత్రం సమర్పించిన.ఈ సందర్భంగా గోకవరం టిడిపి నాయకులుమాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి పరిపాలన చేతకాదని పాలనని ప్రజలకు బాగా అర్థమైనదని అన్నారు.ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి నాయకులు తెలిపారు. గత ప్రభుత్వంలో చేసిన విద్యుత్ ఒప్పందాలను ఈ వైకాపా ప్రభుత్వం వచ్చాక రద్దు చేసిన ఘనత వైయస్ జగన్ కే దక్కుతుందని తెలుగు తమ్ముళ్లు అన్నారు. గంటల తరబడిన విద్యుత్ సరఫరా లేక గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలు వితంతువులు అవస్థలు పడుతున్నారని అన్నారు.విద్యుత్ సబ్ స్టేషన్ కు ఫోన్ చేస్తుంటే సకాలంలో ఉద్యోగస్తులు ఎవరూ తగిన సమాచారం ఇవ్వడం లేదని గోకవరం విద్యుత్ ఏఈ అశోకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి.పాలూరి బోసుబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్, టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్, గునుపే భీమరాజు, కొల్లపు చంటి, రాపాక వీరబాబు,వడ్లపాటి పవన్,కొల్లపు సుబ్బారావు, గునిపే బాల తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ట్ అయిన "గుడుంబా శంకర్" రచ్చ.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అయితే ఇప్పుడు మంచి హై లో ఉన్నారు అని చెప్పాలి. ఓ పక్క తన సెన్సేషనల్ ప్రాజెక్ట్ "ఓజి" నుంచి అప్డేట్స్ హైప్ అలాగే ఇంకో పక్క తన వింటేజ్ చిత్రం "గుడుంబా శంకర్" రీ రిలీజ్ హంగామాతో పవన్ బర్త్ డే ని నెక్స్ట్ లెవెల్లో చేసుకుంటున్నారు. ఇక ఇదిలా ఉండగా నిన్నటి నుంచే గుడుంబా శంకర్ మేనియా అయితే ఇప్పుడు స్టార్ట్ అయ్యింది. హైదరాబాద్ క్రాస్ రోడ్స్ లో సహా పలు సింగిల్ స్క్రీన్స్ లో సినిమా షోస్ తో ఫ్యాన్స్ రచ్చ చేస్తున్న ఫోటోలు వీడియోలు అయితే ఇప్పుడు వైరల్ గా మారాయి. ఇక మళ్లీ ఈ సెప్టెంబర్ 2 నుంచి మళ్లీ షోస్ పడనున్నాయి. ఆరోజు పవన్ బర్త్ డే కావడంతో అయితే ఇక ఆరోజు మరింత స్థాయిలో రచ్చ ఉంటుంది అని ఎక్స్పెక్ట్ చెయ్యొచ్చు. ఇక ఈ చిత్రానికి వీర శంకర్ దర్శకత్వం వహించగా పవన్ స్క్రీన్ ప్లే అందించారు అలాగే మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని నాగబాబు నిర్మాణం వహించారు.

# జాతిరత్నాలు అనుదీప్ నయా అవతార్..



పిట్టగోడ అనే ఫ్లాప్ మూవీతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమైన అనుదీప్ .. ఆ తర్వాత 'జాతిరత్నాలు' సినిమాతో ఓవర్ నైట్ క్రేజీ డైరెక్టర్ గా మారిపోయారు. ఒక్క సారిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యారు. ఇదే జోష్ లో కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ తో 'ప్రిన్స్' అనే ద్విభాషా చిత్రం చేయగా అది బోల్తా కొట్టింది. అయితే దర్శకుడిగా ఉన్న ఆయన తనలోని మరో కొత్త కోణాన్ని బయటపెట్టేందుకు రెడీ అయిపోయారు. నటుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. తన ఫన్నీ కామెడీ మాటలతో, ఇనోసెంట్ ఎక్స్ ప్రెషన్ తో పాపులర్ అయ్యారు అనుదీప్. ముఖ్యంగా ఇంటర్వ్యూల సమయంలో యాంకర్ల ముఖాల్లో ఓ క్వశ్చన్ మార్క్ రెయిజ్ చేయడం, షార్ట్ ఆన్సర్స్ చెప్పడం.. ఇలా రకారకాలుగా సోషల్ మీడియాలో బాగా హైలైట్ అయ్యారు. మంచి క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే ఇప్పుడాయన నటుడిగా మారారు. ఎన్టీఆర్ బావమరిది నటిస్తున్న నార్నె నితిన్ కొత్త సినిమా మ్యాడ్ లో ఓ పాత్ర పోషించారు. కాలేజ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్ర టీజర్ తాజాగా రిలీజై ఆకట్టుకుంది. ఇందులో అనుదీవ్ కాలేజు కుర్రాళ్లతో పాటు కనిపించి ఆకట్టుకున్నారు. అనుదీప్ కామెడీ టైమింగ్ ఓ రేంజ్ లో ఉన్నట్టు అర్థమవుతోంది. అనుదీప్ తన మార్క్ కామెడీతో బాగానే నటించారని అనిపిస్తోంది. అసలే అనుదీప్ ఎక్కడ ఉంటే అక్కడ నవ్వులే నవ్వులు అన్న ప్రచారం కూడా ఉంది. మనం చాలా సార్లు ఇంటర్వ్యూలలో చూస్తూనే ఉన్నాం. చూడాలి మరి ఈ సారి నటుడిగా మారి తెరపై ఆయన ఎలాంటి పెర్ఫార్మెన్స్ ఇచ్చారనేది. ఒకవేళ ఈ చిత్రంలో అనుదీప్ కామెడీ బాగా పండితే.. తాను డైరెక్ట్ చేసే సినిమాలతో పాటు ఇతర చిత్రాల్లోనూ కనిపించే అవకాశం ఉంటుంది.

ఇకపోతే ప్రస్తుతం ఆయన ఏ చిత్రాన్ని డైరెక్ట్ చేయలేదు. ఇక మ్యాడ్ సినిమా విషయానికొస్తే.. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. చిత్రంలో నార్నె నితిన్, రామ్ నితిన్, సంతోష్ శోభన్ తమ్ముడు సంగీత్ శోభన్, గౌరీ ప్రియా రెడ్డి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. సితారా, ఫార్చూన్ ఫోర్ సంస్థలు సంయుక్తంగా కలిసి చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ కథ మొత్తం కాలేజ్ చుట్టూనే తిరుగుతుందని అర్థమైంది. కాలేజీ గ్యాంగులు, సీనియర్ల ర్యాగింగ్, ప్రేమలు, కొట్లాటలు అన్నింటినీ తాజా ట్రైలర్ లో చూపించారు.

# రాజమౌళి ఇంకా ఖుషి దగ్గరే!

టాలీవుడ్ టాప్ డైరెక్టర్లలో రాజమౌళి ఒకరు. అసలు టాలీవుడ్ కీర్తిని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఘనత ఆయనది. బాహుబలితో దేశ వ్యాప్తంగా తమ సత్తా చాటిన ఆయన, ఇక ఆర్ఆర్ఆర్ తో ఏకంగా గ్లోబల్ స్థాయికి ఎదిగారు. అంతేకాదు, ఓ తెలుగు సినిమాలోని పాటకు ఆస్కార్ వచ్చేలా చేయగలిగారు. అందుకే, ప్రతి ఒక్క నటుడు రాజమౌళితో ఒక్క సినిమాలో నటించే అవకాశం వచ్చినా చాలు అని ఆశపడుతూ ఉంటారు. ఆర్ఆర్ఆర్ కంటిన్యూస్ రెండు సంవత్సరాలు పాటు శ్రమించిన ఆయన ప్రస్తుతం ఫ్రీ గా ఉన్నారు. దీంతో, సరదాగా భార్యతో కలిసి సమయాన్ని ఆస్వాదిస్తున్నారు. తాజాగా శివా నిర్వాణ దర్శకత్వంలో సమంత, విజయ్ దేవర కొండ



జంటగా నటించిన ఖుషీ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాను రాజమౌళి వీక్షించారు. ప్రసాద్ ఐమ్యాక్స్ లో భార్య రమా రాజమౌళి, ఇతర సినీ ప్రముఖులతో కలిసి ఆయన ఖుషీ మూని ఆస్వాదించారు. దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్ గా మారాయి. నిజానికి రాజమౌళి ఈపాటికి బిజీ అయిపోవాలి. ఆర్ఆర్ఆర్ తర్వాత మహేష్ బాబుతో సినిమా తీస్తున్నట్లు ఎప్పుడో ప్రకటించారు. ఈ మూవీ ఎప్పుడో మొదలవ్వాల్సింది. కానీ, మహేష్ గుంటూరు కారం ఇంకా షూటింగ్ పూర్తి కాలేదు. అది పూర్తయితే తప్ప, మహేష్ ఈ సినిమా పై ఫోకస్ పెట్టడు. ఒక వేళ గుంటూరు కారం పూర్తయినా, రాజమౌళికి నచ్చినట్లుగా మహేష్ తన బాడీని మార్చుకోవాల్సి ఉంటుంది. అలా మార్చుకున్న తర్వాత వర్క్ షాప్ తో రాజమౌళి మూవీ మొదలుపెట్టే అవకాశం ఉంటుంది. ఇక, ఒక్కసారి రాజమౌళి సినిమా మొదలు పెట్టాడు అంటే, అది పూర్తయ్యే వరకు మరే విషయాన్ని పట్టించుకోరు. ఇప్పుడంటే, సినిమా మొదలుపెటట్లేదు కాబట్టి, ఇదిగో ఇలా సినిమాలు చేస్తున్నాడు. ఇదిలా ఉండగా, ఇటీవల రాజమౌళి ఓ యాడ్ షూట్ చేశారు. ఆ యాడ్ లో ఆయన మునుపెన్నడూ చూడని విధంగా చాలా స్టైలిష్ గా కనిపించడం విశేషం. ఆ ఫోటోలు, వీడియోలు నెట్టింట విపరీతంగా వైరల్ చేశాయి. ఆ లుక్ లో రాజమౌళిని చూసి హీరోలా ఉన్నారంటూ అందరూ కామెంట్స్ చేశారు.

# షారుఖ్ తో క్రేజీ మూమెంట్స్ షేర్ చేసుకున్న అనిరుద్.!

ప్రస్తుతం బాలీవుడ్ సహా సౌత్ ఇండియా సినిమా కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ పాన్ ఇండియా సినిమానే "జవాన్". బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా దర్శకుడు అట్లీ తెరకెక్కించిన ఈ చిత్రం లేటెస్ట్ ట్రైలర్ తర్వాత మరింత హైప్ ని తెచ్చుకుంది. ఇక ఈ అవైటెడ్ సినిమాకి ఇంత హైప్ రావడంలో మరో కారణం సంగీత దర్శకుడు అనిరుద్ కూడా అని చెప్పాలి. పాటలు పక్కన పెడితే నేపథ్య సంగీతం అనిరుద్ అదరగొట్టేసాడు. ఇక లేటెస్ట్ గా కోలీవుడ్ లో జరిగిన భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో షారుఖ్ తో కలిసి అనిరుద్ చేసిన రచ్చ కూడా మంచి వైరల్ గా మరగా తన సోషల్ మీడియా ద్వారా



అయితే అనిరుద్ ఇంట్రెస్టింగ్ పోస్ట్ లు షేర్ చేసాడు. మరి ఆ ఈవెంట్ తో షారుఖ్ తో కలసి చేసిన క్రేజీ మూమెంట్స్ మరియు వీడియో, పిక్స్ ని షేర్ చేసి కింగ్ సైజ్డ్ లవ్ అంటూ షారుఖ్ పై గౌరవం ప్రేమని వ్యక్తం చేశాడు. దీనితో ఈ ఫోటోలు వీడియో వైరల్ గా మారాయి.

# డైనో "సలార్" మంత్ షురూ..!




ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కించిన ఈ సినిమాపై ఇప్పుడు అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మరి దీనితో అయితే ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం పాన్ ఇండియా ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా అయితే ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమా అయితే ఈ సెప్టెంబర్ 28న రిలీజ్ కాబోతున్న సంగతి తెలిసిందే. మరి ఈ డేట్ ని అయితే ఎప్పుడో ఫతా ఏడాది ఆగస్టులో మేకర్స్ లాక్ చేశారు. మరి ఫైనల్ గా అయితే ఈ సెప్టెంబర్ నెల ఈరోజు నుంచి ఆరంభం కావడంతో ఫ్యాన్స్ ఇక ట్రైలర్ తో పాటుగా తమ డైనో "సలార్" స్టార్ట్ అయ్యింది అంటూ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ రచ్చ స్టార్ట్ చేశారు. దీనితో ఈ ట్యాగ్ వైరల్ అవుతుంది అలాగే చిత్ర యూనిట్ నుంచి కూడా ఓ అప్డేట్ ని అయితే వారు ఆశిస్తున్నారు.

# మాస్ రాజా దమ్ దమ్ చేసేందుకు రెడీ..!

ధమాకా వాల్తేరు వీరయ్య రెండు హిట్లతో సూపర్ ఫాంలో ఉన్న రవితేజ ఆ తర్వాత వచ్చిన రావణాసుర సినిమాతో నిరాశ పరచాడు. ఈ సినిమా విషయంలో రవితేజ అంచనాలు తప్పాయి. సుధీర్ వర్మ డైరెక్షన్ లో తెరకెక్కిన రావణాసుర సినిమా తో హ్యాట్రిక్ మిస్ అయ్యాడు రవితేజ. ప్రస్తుతం టైగర్ నాగేశ్వరరావు సినిమా చేస్తున్నాడు మాస్ రాజా. వంశీ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై భారీ క్రేజ్ వచ్చేలా చేసింది. రవితేజ సరసన నుపుర్ సనన్ హీరోయిన్ గా నటిస్తున్న టైగర్ నాగేశ్వరరావు సినిమాకు జివి ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ఈ నెల 5న రిలీజ్ చేయనున్నారు. ఫస్ట్ సాంగ్ గా ఏక్ దమ్ ఏక్ దమ్ అనే మాస్ సాంగ్ రాబోతుంది. రవితేజ సినిమాల్లో సాంగ్స్ కూడా మాస్ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేస్తాయి. తన ప్రతి ఆల్బంలో అలాంటి సాంగ్స్ ఉండేలా చూసుకుంటాడు రవితేజ. ఈ క్రమంలో టైగర్ నాగేశ్వర రావు సినిమాలో కూడా ఏక్ ధం ఏక్ ధం అంటూ మంచి రెట్రో రొమాంటిక్ సాంగ్ తో వస్తున్నారు. ఏక్ ధం ఏక్ ధం సాంగ్ రిలీజ్ పోస్టర్ లో రవితేజ మాస్ లుక్ అదిరిపోయింది. హీరోయిన్ ని టీజ్ చేస్తూ రవితేజ యాటిట్యూడ్ ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇస్తుంది. రిలీజైన పోస్టర్ లో నుపుర్ సనన్ థై షో అదిరింది. సో టైగర్ నాగేశ్వర రావు నిజమైన రూమర్స్ తో రూపొందిస్తున్న సినిమాగా స్టువర్టుపురం దొంగ టైగర్ నాగేశ్వర రావు కథతో వస్తుందని తెలుస్తుంది. సినిమా టీజర్ మేకింగ్ స్టామినా తెలియచేయగా సాంగ్ పోస్టర్ ఆడియన్స్ ని లాక్ అయ్యేలా చేస్తుంది. దసరా బరిలో దిగుతున్న టైగర్ నాగేశ్వరరావు సినిమాపై బజ్ ఓ రేంజ్ లో ఉంది. సినిమాతో రవితేజ స్టామినా పాన్ ఇండియా లెవ్ల్ లో చూపించాలని ఫిక్స్ అయ్యారు. రవితేజ కూడా ఈ సినిమా మీద ఫుల్ కాన్ ఫిడెంట్ గా ఉన్నాడు. ఈ సినిమా తర్వాత రవితేజ ఈగల్ సినిమా చేస్తున్నాడు. అది కూడా 2024 సంక్రాంతికి వస్తుంది.









Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197